ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 26, అక్టోబర్ 2024 16 పేజీలు





# భద్రాద్రిలో గవర్నర్ పర్యటన విజయవంతం



**రామయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గవర్నర్**

**తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా వార్డులను ప్రారంభించిన జిష్ణుదేవ్ శర్మ**

**భారీ బందోబస్తు నడుమ సాగిన గవర్నర్ పర్యటన**

9 లో..

భద్రాచలం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ భద్రాచలం పర్యటన శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు సమీక్షించారు. గురువారం సాయంత్రం బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో ఐటీసీ గెస్ట్‌హైస్‌కు చేరుకున్న గవర్నర్ రాత్రి అక్కడే బస చేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు ఐటీసీ గెస్ట్ నుంచి భద్రాచలం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి బయలుదేరే ముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.



# అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలి

**రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ**

**పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యత**

**ఖమ్మం బౌద్ధస్థూపం అభివృద్ధితో పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎడ్యుకేషన్ టూర్ నిర్వహణను మెచ్చుకున్న గవర్నర్**

**కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ప్రముఖులు, కళాకారులు, రచయితలు, క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించిన గవర్నర్**

8 లో..

ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలని, ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఖమ్మం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమీ షనర్ సునీల్‌దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి జిల్లా అధికారులు, ప్రముఖులు, కళాకారులు రచయితలు క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు. ఖమ్మం జిల్లా ప్రాముఖ్యం సంస్కృతి, సాంప్రదాయాలు, వివిద శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు తెలియజేశారు.



8వ పేజీలో...

## డిసెంబర్ 21న మాదిగలు హైదరాబాదుకు తరలిరావాలి

**సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా ఎస్సీవర్గీకరణ అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వం**

**విద్యా,ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్న మాదిగ యువత**

**సీఎం సీటు పదిలం కోసం వర్గీకరణను పట్టించుకోని సీఎం రేవంత్‌రెడ్డి**

**వచ్చే నెల 4 నుంచి మాదిగల ధర్నాలు,16 నుంచి రథయాత్రలు**

**ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**

ఖమ్మం,అక్టోబర్ 25, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం కోసం మాదిగలు మరో ధర్మయుద్ధానికి సిద్దం కావాలని అందుకోసం డిసెంబర్ 21న హైదరాబాదుకు మాదిగలంతా లక్షలాదిగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. స్థానిక టీఎన్జీవోస్ భవన్‌లో శుక్రవారం జరిగిన మాదిగల ధర్మ యుద్ధ

## అక్రమ ఇసుక సీజ్ వివాదం

**- బీఆర్ఎస్‌తో మొదలై కాంగ్రెస్‌కు చుట్టుకున్న వైనం**


**- చినరావిగూడెం సొసైటీలో చిచ్చు**

**- చోద్యం చూస్తున్న రెవెన్యూ యంత్రాంగం**

**- రైజింగ్ కాంట్రాక్టర్, వేలం దారుడి మూలంగా విడిపోయిన సొసైటీ**

**- అక్రమ ఇసుకపై నోరుమెదపని అధికారులు**

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, అక్టోబర్ 25 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చినరావిగూడెం ఇసుక సొసైటీ పంచాయతీ జిల్లా వ్యాప్తంగా



రెవెన్యూ విడుదల చేసిన లేఖ

2వ పేజీలో...

సంచలనాలకు తెర లేపింది. చినరావిగూడెం ఇసుకర్యాంపు వద్ద అక్రమ ఇసుకను సీజ్ చేసిన రెవెన్యూ యంత్రాంగం చట్టబద్ధంగా సంబంధిత శాఖల అనుమతితో నిర్వహించిన వేలం అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య చిచ్చుపెట్టింది. రైజింగ్ కాంట్రాక్టర్ చినరావిగూడెం సమ్మక్క-సారక్క ట్రైబల్ సాండ్ క్వారీ లేబర్ కాంట్రాక్ట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పేరిట 2021లో 2.48లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తోలకాలకు సంబంధించి అనుమతులు పొందారు. 164మంది సభ్యులు



16వ పేజీలో...

## ఖమ్మం జిల్లాలో రేపు డిప్యూటీ సీఎం పర్యటన

**కలెక్టరేట్లో ఎస్బిఐ బ్రాంచ్ ప్రారంభించనున్న విక్రమార్క**

# అక్రమ ఇసుక సీజ్ వివాదం

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్న ఈ సొసైటీలో 10మంది కమిటీ సభ్యులు ఏకపక్షంగా వ్యవహరించడం మూలంగా తమకు సొసైటీ ద్వారా చేరాల్సి న లబ్ధి సకాలంలో అందలేదన్నది మేజర్ సభ్యుల వాదన. ఈ నేపథ్యంలో సొసైటీ 2021లో పొందిన ఇసుక తోలకాలకు సంబంధించి గడువు ముగియగా ఇసుక క్వారీ వద్ద నిల్వ ఉన్న ఇసుకను రెవెన్యూ అధికారులు అది అక్రమ ఇసుక నిల్వలు అంటూ 2024 సెప్టెంబర్ 20వ తేదీన స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ పద్ధతిలో అధికారికంగా మణుగూరు రెవెన్యూ యంత్రాంగం స్వాధీనం చేసుకున్న ఇసుకను జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ వారి అనుమతులతో ఈనెల 5వ తేదీన వేలం నిర్వహించడం జరిగింది. బహిరంగ పద్ధతిలో చట్టబద్ధంగా 10మంది వేలందార్ల సమక్షంలో నిర్వహించిన ఈ అక్రమ ఇసుక రూ.14.42 లక్షలకు కొనుగోలు చేసుకున్న వ్యక్తి రవాణా చేసుకునే విధంగా రెవెన్యూ యంత్రంగం వద్ద నుంచి అనుమతులు

పొందారు. ఈ ప్రక్రియ అంతా స్థానిక రెవెన్యూ యంత్రాంగం సాండ్ మైనింగ్ నిబంధనలకు లోబడి నిర్వహించినప్పటికీ రైజింగ్ కాంట్రాక్టర్, ఇసుక వేలం పొందిన వ్యక్తికి మధ్య తలెత్తిన విభేదాలు సొసైటీని రెండు ముక్కలుగా చీల్చేసాయి. 2021లో చినరావిగూడెం సొసైటీ ద్వారా ఇసుక కాంట్రాక్టు పొందిన రైజింగ్ కాంట్రాక్టర్ నాటి అధికార పార్టీకి అత్యంత సన్నిహితునిగా నాటి ఎమ్మెల్యేకు వాటా ఉందంటూ బహిరంగంగా పలువురిని ప్రత్యక్షంగా, పరోక్షంగా బెదిరిస్తూనే అక్రమ రవాణాకు తెరలేపారు. తాజాగా అధికారం మారినప్పటికీ అధికార పార్టీలోని స్థానిక ఎమ్మెల్యే వ్యతిరేక వర్గానికి అత్యంత సన్నిహితునిగా మారిన రైజింగ్ కాంట్రాక్టర్ ఇదే ఇసుక వివాదాన్ని ప్రస్తుత ఎమ్మెల్యేకు కూడా అంటించడం కాంగ్రెస్‌పార్టీలోని కొందరు నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. వివాదం తలెత్తడానికి ఇసుక వేలం ప్రధాన కారణమైన ప్పటికీ అది చట్టబద్ధంగానే నిర్వహించామని చెప్పేందుకు అధికారులెవ్వరూ ముందుకు రాకపోవడంతో రోజూవారీగా చినరావిగూడెం సొసైటీలో గొడవలు చెలరేగుతున్నాయి. సీజ్ చేసిన ఇసుకకు మెట్రిక్ టన్నుకు రూ.27, ఇసుకకు రూ.375లు చెల్లించే విధంగా ప్రభుత్వ గణాంకాలను అనుసరించి చలానాలు చెల్లించిన వ్యక్తి ఇసుక తోలుకునేందుకు అవకాశం లేకపోవడంతో జిల్లా యంత్రాంగాన్ని ఆశ్రయించినట్లు తెలిసింది. సమ్మక్క–సారక్క సొసైటీలోని సభ్యులు అత్యధికులు ప్రస్తుత కమిటీ చెల్లనేరదని, నూతన కమిటీ ఏర్పాటుచేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటీషన్ కూడా జిల్లా అధికారుల పరిశీలనలో ఉంది. పోటాపోటీగా సొసైటీలోని రెండు వర్గాలు ఒకరు రైజింగ్ కాంట్రాక్టర్ పక్షాన, మరొకరు వేలం ద్వారా టెండరు పొందిన వ్యక్తి పక్షాన చేస్తున్న పోరాటంలో కాంగ్రెస్‌పార్టీ పావుగా మారిపోయింది. వేలం ద్వారా ఇసుక పాడుకున్న వ్యక్తి కాంగ్రెస్‌పార్టీకి చెందిన వ్యక్తి అని ఆరోపణ చేస్తున్న రైజింగ్ కాంట్రాక్టర్ వర్గం ఓ అడుగు ముందుకు వేసి అధికార కాంగ్రెస్ పార్టీలోని ఎమ్మెల్యే వ్యతిరేక వర్గంతో జతకట్టడంతో చినరావిగూడెం వివాదం రసవత్తరంగా మారింది. గొడవులు ఇంత తీవ్రతరంగా ఓ గ్రామానికి చిచ్చు రగిల్చినప్పటికీ వేలం నిర్వహించిన రెవెన్యూ యంత్రాంగం మాత్రం ఈ వివాదంతో మాకేం సంబంధం లేదన్నట్లు వ్యవహరించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలం నిర్వహించిన ఇసుకను తోలుకోవడానికి వీలులేదంటూ స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన సందర్భంలోనూ అది అక్రమ ఇసుక, వేలం మేమే నిర్వహించాం అని చెప్పలేని అచేతనావస్థలో రెవెన్యూ యంత్రాంగం ఉండడం అధికార కాంగ్రెస్ నేతలను విస్మయానికి గురిచేసింది. ఏది ఏమైనప్పటికీ మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చినరావిగూడెం సొసైటీ వివాదానికి ముగింపు పలకాల్సింది రెవెన్యూ యంత్రాంగమేనని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కాలేదు

అవినీతికి ఆజ్యంపోస్తున్న కాంగ్రెస్

అవినీతి అధికారుల్లారా ఖబర్ధార్

ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

**మహబూబాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలన్నింటిని వెంటనే అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతంగానికి ఇచ్చిన హామిలన్నింటిని తప్పకుండా అమలు చేయాలన్నారు. వర్షాకాలం పూర్తికావోస్తున్నా ఇంతవరకు రైతుభరోసా ఇవ్వకపోవడం రైతులను మోసం చేయడమే అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎవరికి అప్పగించారో చెప్పాలని అసలు ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పెట్టిన విధంగా అన్నిరకాల వరిపంటలకు రూ.500బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫి చేస్తామని అధికారంలోకి వచ్చి రైతులకు రుణమాఫి చేయకుండా చిన్నచిన్న కారణాలతో రాష్ట్రంలో ఇప్పటి వరకు 40శాతం మందికి కూడా రుణమాఫి చేయలేదని మండిపడ్డారు. హాస్టళ్ల దుస్థితి మరీ దయనీయంగా మారిందని నీళ్లచారు, పురుగుల అన్నంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, వైద్యసదుపాయాలు లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని అప్పులు చేసి వైద్యం చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క గ్యారెంటిని కూడా పూర్తిగా అమలు చేయలేదని మండిపడ్డారు. చెరువుల్లో ఇళ్లు నిర్మించారని సాకులతో అనేకమంది పేదల ఇళ్లను నిర్ధాక్షిణంగా కూల్చారని అన్నారు. ఏసిబి ట్రాప్‌లో చిక్కుకున్న అవినీతి అధికారులను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకరావడం క్షమించరాని నేరమని, వారిని జిల్లాకు తీసుకొచ్చి జిల్లాను సర్వనాశనం చేస్తుందని ధ్వజమెత్తారు. ఈ జిల్లాలో పనిచేసే అధికారులు ప్రజల కోసం పనిచేయాలని లేనియెడల శ్రీకృష్ణ జన్మస్థానానికి పంపిస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ కమిటీలు కాంగ్రెస్ కమిటీలు అవుతున్నాయని జీవోలో చైర్మన్, వార్డు కౌన్సిలర్ ఉండాలని జీవో ఉన్నా జీవోను బేఖాతర్ చేస్తున్నారని ఆరోపించారు. మీ కమీషన్‌ల కొరకు ఇందిరమ్మ కమిటీలు వేసుకుంటున్నారా అని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి జీవో ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ఏమాత్రం తప్పుదోవ పట్టిస్తే ప్రజాక్షేత్రంలో పోరాటాలు చేసి నిలదీస్తామన్నారు. చెరువు శిఖాల్లో ప్లాట్లు చేసి విక్రయిస్తుంటే జిల్లా కలెక్టర్‌కు కనిపించడంలేదా అని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక కార్యకాలపాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు, బిఆర్ఎస్ నాయకులు కన్నా, వెంకన్న, కరుణాకర్‌రెడ్డి, దేవేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.



# తులం బంగారంపై అసెంబ్లీలో ప్రశ్నిస్తా

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**బచ్చన్నపేట, అక్టోబరు 25 ప్రభాతవార్త :**

కళ్యాణ లక్షీనమ లబ్ధిదారులు తులం బంగారం అడుగుతున్నారని, వారికోసం అసెంబ్లీలో అడుగుతానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నిన్నటి రోజున ఎమ్మార్వో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకార్యక్రమం మండలకేంద్రంలోని రైతువేదిక వద్ద ఉందని తెలియచేశారు. ఈసందర్భంగా నేను రెండుగంటలకు వస్తానని తెలియచేయడం జరిగిందని ఐతే శుక్రవారం మధ్యాహ్నం 1.45గంటలకు ఎమ్మార్వో మా పీఏకు ఫోన్‌చేసి ఈకార్యక్రమ రద్దు అయినయందని, మంత్రి వస్తారని తెలియచేశారన్నారు. ఇక్కడికి మంత్రి వస్తే స్వాగతిస్తామని, తమ సమస్యలుకూడా తెలియచేస్తామన్నారు. అధికారులు ఎవరైనా కూడా ప్రోగ్రాం ఏది ఇచ్చారో అది మాత్రమే ఫాలో కావాలని ప్రోటోకాల్ కావాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ వారు అధికారులను ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపించారు.

లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయడం మంచిది కాదని అధికారులకు తెలిపారు. వచ్చేసరికి ఇలాంటి సమస్యలు రాకుండా కోఆర్డినేషన్‌తో చేసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని నియోజకవర్గాల్లో ఏవిధంగా కలిసి ప్రోగ్రాం చేస్తున్నారో ఆ విధంగా చేయాలని, ఇక్కడ కూడా అదేవి ధంగా చేద్దాం అన్నారు. లబ్ధిదారులందరికి తులం బంగారం ఇవ్వడంలేదని చెబుతు న్నారు.. వారి తరుపున కూడా ఖచ్చితంగా అసెంబ్లీలో తెలియచేస్తానని అన్నారు.

కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షడు బొడిగం చంద్రారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పాక్స్ డైరెక్టర్ మద్దికుంట రాధరెడ్డి, పాక్స్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఆహ్లాదాన్ని ఇస్తున్న హరితగుహలు



**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

హరితహారం పథకం ద్వారా గ్రామాలలో రోడ్లకు ఇరువైపులా పెట్టిన మొక్కలు వృక్షాలుగా మారి నేటీ హరితగుహలుగా తయారై బాటసారులకు ఆహ్లాదాన్ని ఇస్తున్నాయి.10 సంవత్సరాల క్రితం హరితహారం పథకం కింద మొక్కలు నాటే కార్యక్రమానికి అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.మొక్కలు నాటేందుకు ప్రతి సంవత్సరం టార్గెట్‌ను ఎంచుకొని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంధ సంస్థలు, మహిళా సంఘాల ఆద్వర్యంలో రహదారులకు ఇరువైపులనే కాకుండా ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలలో మొక్కలు నాటారు.నాడు నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా ఎదిగి నీడతో పాటు ఆహ్లాదాన్ని ఇస్తున్నాయి.పలు గ్రామాలలో ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి కలుపుతూ మొక్కలు నాటారు. ఇట్టి మొక్కలు పెద్దవై అల్లుకుపోయి గృహాలుగా దర్శనమిస్తున్నాయి. ఈ హారిత గుహలు చూపారులను ఆకట్టుకుంటు న్నాయి. ఆయా గ్రామాల నుంచి ప్రయాణాలు కొనసాగించేవారు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు,ఇటీవల కాలంలో కొంతమంది యువకులు రహదారుల వెంట కెమెరాలతో దర్శనమిస్తూ ఫోటోషూట్‌లు చేస్తున్నారు. మరికొంతమంది యువకులు షాట్ ఫీల్మ్‌లు ,వెడ్డింగ్ షూట్లు సైతం చేస్తున్నారు. మండలంలోని చంద్రాయపల్లి, బాంజుపేట, మాదన్నపేట, నాగుర్లపల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాలలో ఈ హరితహారం చెట్లతో అల్లుకుపోయిన గుహలు దర్శనమిస్తున్నాయి.

# విద్యుత్ కాంతులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

పట్టణంలోని వరంగల్ రోడ్ సెంటర్‌లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం విద్యుత్ కాంతులతో వెదజల్లుతూ చూపారులను ఆకట్టుకుంటుంది.గతంలో అతిథి గృహంగా ఉన్న భవనాన్ని ఎమ్మెల్యే మాధవరెడ్డి బస్టాండ్ సమీపంలో ఉండడం వలన కార్యాలయానికి వచ్చే వారికి సులువుగా ఉంటుందని క్యాంపు కార్యాలయంగా మార్చి పునరుద్ధరణ పనులు చేపట్టారు.కార్యాలయాన్ని అన్ని హంగులతో నిర్మించి కార్యాలయం ముందు గ్రీనరీ ఏర్పాటు, వాహనాలు పార్కింగ్ తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని పునరుద్ధరణ చేశారు.ప్రస్తుతం దీపావళి పండుగ సమీపిస్తున్నందున అధికార పార్టీ నాయకులు ఎంతో చొరవ చూపి భవనం చుట్టూ,భవనం ముందు ఉన్న పలురకాల చెట్లకు ప్రహారీ గోడ, గేటుకు రంగు రంగుల విద్యుత్ లైట్లను అమర్చి సుందరంగా అమర్చారు.దీంతో సాయంత్రం 6గంటల నుంచి రాత్రి అంతా క్యాంపు కార్యాలయం విద్యుత్ కాంతులను వెదజల్లుతూ చూపారులకు ఆకర్షణంగా దర్శనమిస్తుంది.

# బయోటెక్నాలజీ విభాగంలో వైష్ణవికి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 25 ప్రభాతవార్త :**

కేయూ విశ్వవిద్యాలయ బయో టెక్నాలజీ విభాగ పరిశోధకురాలు అనుముల వైష్ణవి కి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ అనుముల వైష్ణవి "ట్రాన్స్ ఫర్మేషన్ ఆఫ్ విసిబుల్ రిపోర్టర్ జెన్ 'రుబి' అండ్ ఎడిటింగ్ ఆఫ్ 'స్మాలో1' జెన్ త్రూ క్రిస్పి కేస్ టెక్నాలజీ ఇన్ సోలనమ్ మెలోన్‌గెన ఐ.సివి గ్రీన్ రౌండ్" అనే అంశంపై విభాగ విశ్రాంత సహాయ ఆచార్యులు డాక్టర్ ఎ.వెంకటేశ్వర్ రావు పర్యవేక్షణలోపూర్తి చేశారు. హన్మకొండకు చెందిన డాక్టర్ అనుముల వైష్ణవి ని పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

## గవర్నర్ పర్యటన విజయవంతం

కొత్తగూడెం, అక్టోబర్ 25 - (ప్రభాతవార్త):




తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రెండు రోజుల పర్యటన విజయవంతం అవడానికి కృషి చేసిన జిల్లా అధికారులకు, ఐటీడీఏ అధికారులకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందనలు తెలిపారు. శుక్రవారం నాడు ఐడీవోసీ కార్యాలయంలో గవర్నర్ సమావేశం అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీ వేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు, అవార్డు గ్రహీతలతో కలిసిన అనంతరం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ... 25, 25 తేదీల్లో గవర్నర్ రెండు రోజుల పర్యటనలో భాగంగా సంబంధిత అధికారులు వారి వారి శాఖల ప్రగతి నివేదికలతో పాటు పర్యటన విజయవంతం అవడానికి ఎంతో కృషి చేశారని, ఆయన తెలుపుతూ పర్యటన విజయవంతం అవడంతో పాలు పంచుకున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఐటీడీఏ, సిబ్బంది స్వయం సహాయక మహిళా బృందాలకు గిరిజన మహిళలకు, పోలీస్ శాఖ వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు.

### హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం పెన్షన్లో కోత విధించకండి...

### - విశ్రాంత పోలీసు అధికారుల సంఘం...

క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 25 (ప్రభాతవార్త :



విశ్రాంత పోలీసు అధికారుల పెన్షన్లో ప్రభుత్వం కమ్యూటెడ్ పోర్షన్ మినహాయించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రభావితులు తెలంగాణ హైకోర్టుకు వెళ్లినందున రిట్ పిటిషన్ నెంబర్ 27058/24 ప్రకారం రికవరీని నిలిపివేయాలని హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చినందున పెన్షన్లో కమ్యూటెడ్ పోర్షన్ మినహాయింపును నిలిపివేయాలని శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ, కోశాధికారి కర్నాటి సోమయ్య, జయకర్‌బాబు, రిటైర్డ్ ఎస్పీటి జనార్ధన్‌లు డిప్యూటీ డైరెక్టర్ ట్రెజరీని శుక్రవారం వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది. డిడి మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వులను అమలు చేయుటకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినారు.

## పోలీస్ కమీషనరేట్‌లో ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ



క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 25 (ప్రభాతవార్త :

ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ఖమ్మం కమీషనరేట్లోకి అందుబాటులోకి వచ్చిందని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. నేర న్యాయ వ్యవస్థ నిర్వహణలో విశ్వసనీయమైన శాస్త్రీయ సేవలను అందిస్తూ శాస్త్రీయ పరిశోధన రంగంలో స్థిరమైన పురోగతిని సాధిస్తున్న ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీని ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మహబుబాబాద్, సూర్యాపేట జిల్లాలకు అందుబాటులో వుండేవిధంగా నగరంలోని జూబ్లీపురా, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భవనంలో (ఓల్డ్ డిపిఆర్‌వో ఆఫీస్) ప్రాంతాయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ఏర్పాటు చేశారని తెలిపారు. ఇకపై ఈ నాలుగు జిల్లాలకు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. హత్య, మానభంగం, దోపిడీ కేసుల్లో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణం సంభవించిన మరణ కారణం తెలుసుకోవడం నేర దర్యాప్తులో అతి ముఖ్యమైన అంశమని, ఇలాంటి కేసుల్లో వైద్యాధికారి శవాన్ని పరీక్షించి, కడుపులోని భాగాలు రక్తం, మెదడు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు మొదలగు శరీర భాగాలు తీసి గతంలో వరంగల్ జిల్లా ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీకి పంపి వాటిని పరీక్షించేవారని, ఇప్పుడు ఖమ్మం ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ విభాగంలో పనిచేసే నిపుణులు శాస్త్రీయ విజ్ఞానంతో పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి నాలుగు జిల్లాల పోలీస్ అధికారులు ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సింగరేణి ఉద్యోగి గోవర్ధన్ రెడ్డి మృతి





సత్తుపల్లి, అక్టోబర్ 25, (ప్రభాతవార్త):

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు ప్రాజెక్టులో డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రాజెక్టు అధికారి పీఏగా విధులు నిర్వహిస్తున్న కొప్పుల గోవర్ధన్ రెడ్డి (57) హైదరాబాదు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న గోవర్ధన్ రెడ్డి చికిత్స నిమిత్తం హైదరాబాదులోని గత 20 రోజుల క్రితం చేరి చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. సింగరేణిలో ఈయన విధి నిర్వహణలో తోటి ఉద్యోగులు, కింది స్థాయి సిబ్బందితో ఆదర్శ ఉద్యోగిగా పేరు తెచ్చుకున్న గోవర్ధన్ రెడ్డి ఆకస్మాత్తుగా మృతి చెందడం పట్ల సింగరేణి సంస్థ మంచి ఉద్యోగిని కోల్పోయిందని ఆయన మృతి జీర్ణించుకోలేక పోతున్నామని, తోటి ఉద్యోగులు, కార్మికులు ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేశారు. ఈయన మృతి వార్త తెలియగానే సత్తుపల్లి పట్టణంలోని ఆయన స్వగ్రామానికి వెళ్లి ఆయన పార్థీవ దేహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డ.ఆ మట్టా దయానంద్ విజయ్ కుమార్, కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, ప్రాజెక్టు అధికారి ఎంవిఆర్ ప్రహ్లాద్, కిష్టారం ప్రాజెక్టు ఎంవి. నర్సింహారావు, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్‌లు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో వెల్ఫేర్ అధికారి దేవదాస్, సింగరేణి ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, పలు పార్టీల నాయకులు , పలు స్వచ్ఛంధ సంస్థల వారు ఉన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం



సత్తుపల్లి, అక్టోబర్ 25, (ప్రభాతవార్త):

పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి మండలం, గంగారం 15వ బెటాలియన్‌లో శుక్రవారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ చట్టర్జీ హాజరై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని, శాంతి భద్రతలతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎండ, వాన, పగలు, రాత్రి అని చూడకుండా ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడేందుకు పోలీసులకు అన్ని వేళలా ప్రజల సహకారం ఉండాలని ఆయన అన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని అన్నారు. అమరులైన పోలీసులకు ప్రతి ఏటా అక్టోబర్ 25వ తేదీన దేశ వ్యాప్తంగా సంస్మరణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని సహాయ దళాధిపతి రంగారెడ్డి అన్నారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు ఓపెన్ హౌస్‌లో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, వాటి పంపిణీ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సాయిబాబు, జానయ్య, భాస్కర్‌తో పాటు పోలీస్ సిబ్బంది విశ్వశాంతి విద్యాలయం, డిఏవి స్కూల్, గంగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాండ్ర కుటుంబాన్ని ఆదుకుంటాం

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

హవల్దార్ ఆర్మోరర్ తాండ్ర రవికుమార్ ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ దేశ రక్షణలో భాగంగా 43 బెటాలియన్ హిమాచల్ ప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్న రవికుమార్ ఈనెల 21న అనారోగ్యంతో మృతిచెందారు. శుక్రవారం పెద్దకర్మలో పారా మిలటరీ ఐటిబిపి తెలుగు జవాన్స్ తరపున 71 వేలు, ఖమ్మం సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసు ఫోర్స్ 10,000, రిటైర్డ్ ఐటిబిటి బ్యాచ్ మేట్స్ తరపున 31 వేలు, భువనగిరి టౌన్ సిఐ 2,000రవి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.

## నేరాలు-దారుణాలు

## రెండు గ్రామాలమధ్య వివాదానికి తెరలేపిన ఇసుక రవాణా

### - లారీలకు పట్టాలు మేమే కడతామంటూ రెండు వర్గాల మధ్య పరస్పర దాడులు



మణుగూరు, (ప్రభాతవార్త), అక్టోబర్ 25 :

మణుగూరు మండల పరిధిలోని సాంబాయిగూడెం గ్రామం వద్ద శుక్రవారం ఉద్రిక్తవాతావరణం ఏర్పడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని పినపాక, మణుగూరు మండలాల సరిహద్దు గ్రామాలకు చెందిన రెండు వర్గాలు ఇసుక రవాణా నిర్వహిస్తున్న లారీలకు తామంటే, తామే పట్టాలు కడతామంటూ ఘర్షణ పడ్డారు. పినపాక మండలం పోతిరెడ్డిపల్లి సొసైటీ నుంచి ఇసుక రవాణా జరుగుతుండగా మణుగూరు మండల పరిధిలోని సాంబాయిగూడెం వద్ద సంబంధిత ర్యాంపుకు సంబంధించిన ఇసుక యార్డు ఉండడంతో లారీలకు పట్టాలు మేమే కడతామని సాంబాయిగూడెం గ్రామస్తులు పోతిరెడ్డిపల్లి వాసులతో గొడవకు దిగారు. ఇసుక ర్యాంపు మొదలైన దగ్గర నుంచి రెండు రెవెన్యూ గ్రామాల మధ్య సమన్వయం కొనసాగుతుండడంతో ఒక్కోరోజు ఒక్కో గ్రామస్తులు లారీలకు పట్టాలు కట్టేవిధంగా ఒప్పందాలు చేసుకున్నారు. తాజాగా శుక్రవారం ఇసుక రవాణా మొత్తం తమ గ్రామం గుండానే కొనసాగుతుండడంతో పాటు యార్డు కూడా తమ గ్రామంలోనే ఉన్నందున పోతిరెడ్డిపల్లి గ్రామస్తులు, సొసైటీ సభ్యులెవ్వరూ లారీలకు పట్టాలు కట్టడానికి వీలులేదంటూ సాంబాయిగూడెం గ్రామస్తులు వివాదానికి దిగడంతో రెండు వర్గాల మధ్య తీవ్ర దూషణలు, తోపులాటలతో సాంబాయిగూడెంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. ఇందుకు సంబంధించి రెండు వర్గాలు వేర్వేరుగా మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నట్లు సమాచారం.

## పొరపాటున యాసిడ్ వాటర్ త్రాగి వ్యక్తి మృతి

పెనుబల్లి, అక్టోబర్ 25, (ప్రభాతవార్త)

పెనుబల్లి మండల పరిధిలోని కె.డబ్ల్యూ చౌడవరం గ్రామానికి చెందిన కణితి సత్యనారాయణ (45) ఈ నెల 16వ తేదీన మద్యం మత్తులో ట్రాక్టర్ బ్యాటరీలో పోసే యాసిడ్‌ను మంచినీళ్ళు అనుకొని త్రాగాడు. ఈ విషయాన్ని తన కుమారుడు కణితి సాయికిరణ్‌కు చెప్పగా వెంటనే కల్లూరులో సోమలింగారెడ్డి హాస్పటల్‌లో చేర్పించి, ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మంలోని ఇండస్ ఆసుపత్రికి తీసుకువెళ్ళి చేర్పించగా, అక్కడ వైద్యం పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. ఈ విషయమై కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

## పేకాడుతున్న వ్యక్తులపై కేసు నమోదు...

ముదిగొండ అక్టోబర్ 25, (ప్రభాతవార్త :

ముదిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కమలాపురం గ్రామంలో పేకాట స్థావరాలపై శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించారు. సీఐ వి.మురళి ఆదేశాల మేరకు కమలాపురం ఊరు చివరన పేకాడుతున్న సమాచారం పురస్కరించుకొని ఏఎస్ఐ మామిడాల సాంబశివరావు ఆధ్వర్యంలో పేకాడుతున్న వారిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా గంటల బ్రహ్మం, నల్లగొండ లక్ష్మయ్య, మహ్మద్ మస్తాన్, తూటిపల్లి గోపి అనే నలుగురు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.3,130 నగదు 102 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

గుండాల (ప్రభాతవార్త):

గుండాల మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కోడపర్తి వెంకటేష్ మృతి చెందారు. అతని కుటుంబాన్ని గ్రామ యువకులు, భగత్ సింగ్ యూత్ అసోసియేషన్స్ బీసీ కాలనీ వారు మృతిని కుటుంబాన్ని పరామర్శించి రూ.11వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవుని బోయిన మల్లేష్, ఉపాధ్యక్షులు మేకల మల్లేష్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కోశాధికారి కోడపర్తి శేఖర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే డా.తెల్లం చొరవతో అభాగ్యులకు ఆపన్నహస్తం

**-సుమారు రూ.1.5లక్షల**

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా అనారోగ్యం గురై వైద్యఖర్చుల నిమిత్తం డబ్బులు లేక ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేసుకుంటుండగా స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు చొరవతో వైద్యఖర్చులకు నిధి జమ అయ్యింది. ఈ మేరకు చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబసభ్యులకు చెక్కులను అందజేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఒక్కరోజే సుమారు రూ.1.5లక్షల విలువ చెక్కులను బాధిత కుటుంబసభ్యులకు అందజేసి ఔరా అనిపించారు. వివరాలలోకి వెళితే ...



భగవాన్‌దాస్ కాలనీ చెందిన వెంకటేశ్వర్లుకు అనారోగ్యానికి గురై ఇటీవల వైద్యం చేయించుకోగా సీఎంఆర్ఎఫ్ నిధి నుంచి మంజూరైన ఆర్ధిక సహాయాన్ని బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అందజేశారు. అదేవిధంగా రిక్షా కాలనీకు చెందిన ఉపేందర్‌కు రూ.60వేల చెక్కును కుటుంసభ్యులకు అందజేశారు. అదేవిదంగా దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామానికి చెందిన అనారోగ్య బాధితురాలు జయమ్మ కుటుంబసభ్యులకు రూ.60వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల అనేకమంది సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారని, ఎమ్మెల్యే చొరవతో సీఎంఆర్ఎఫ్ నిధి మంజూరు అవ్వడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్రా రాము, భీమవరపు వెంకట్‌రెడ్డి, చేగొండి శ్రీనివాస్,ముర్రాం వీరభద్రం, కృష్ణార్జునరావు, మట్టా శివాజీ, తోట రమేష్, గోనే సుధాకర్, మట్టా వెంకటేశ్వర్లు, రంజిత్, శ్రీనివాస్, హుస్సేన్, పుల్లారావు,తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచాలంకరణ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి శుక్రవారం స్వర్ణకవచాలంకరణ నిర్వహించారు. ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాత సేవ, ఆరాధన కాలం, అభిషేకం, నిత్య పూజాధి కార్యక్రమాలు యధావిధిగా జరిపారు. తదుపరి మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్యకళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

## రాష్ట్ర గవర్నర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ శ్రేణులు

*సారపాక, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ శుక్రవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా విచ్చేయడంతో జిల్లా బీజేపీ శ్రేణులు ఐటీసీ గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. భద్రాచలం నియోజకవర్గంలోని రెండు మండలాలైన వెంకటాపురం, వాజేడు మండలాలు ములుగు జిల్లాలో కలిసాయని, అట్టి మండలాలను తిరిగి భద్రాచలం నియోజకవర్గంలో కలపాలని, అదేవిధంగా రాష్ట్ర విభజనలో ఆంధ్రలో విలీనమైన భద్రాచలంకు ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలియజేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ కుంజా ధర్మ, గుగులోత్ బాలునాయక్, బూర్గంపహాడ్ మండల అద్యక్షుడు బీరక సాయి, శ్రీను, భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, బూర్గంపహాడ్ మండల మాజీ అధ్యక్షుడు చుక్కపల్లి బాలాజీలు ఉన్నారు.

## రియూజ్ స్టాల్‌ను వీక్షించిన గవర్నర్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్‌వర్మ పర్యటన సందర్భంగా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్ నందు బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ నుంచి ఏర్పాటు చేసిన రియూజ్ స్టాల్ నందు ప్రజలు గ్రామంలో వాడి పారేసిన పాస్టిక్ బాటిల్స్‌తో తయారు చేసిన ఏకోబ్రిక్ టీపాయ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గవర్నర్ టీపాయ్‌ను చూస్తుండగా వాడి వదిలి వేయబడన వాటర్, కూల్‌డ్రింక్స్ బాటిల్స్‌తో టీపాయ్‌ను తయారు చేసిన విధానాన్ని కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ వివరించగా అద్భుతంగా చేశారు అంటూ కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు విద్యాచందన, వేణుగోపాల్, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరెడ్డి, ఎస్‌బీఎం జిల్లా కో.ఆర్డినేటర్ రేవతి, ఖాదర్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్‌కుమార్, సారపాక పంచాయతీ కార్యదర్శి మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యం అభినందనీయం

**-ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన**

**కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు చదవడం, రాయడం, ఇంగ్లీష్‌లో పదాలు చెప్పడం ఎంతో అభినందనీయమని నర్సాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. కాంప్లెక్స్ పరిధిలోని వైట్.నగరం, రామకృష్ణాపురం గ్రామాల్లో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 1వ తరగతి నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రతిభను ఆయన ప్రశంసించారు. తెలుగు, ఇంగ్లీష్, లెక్కల్లో విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు. విద్యార్థులకు విద్యాబోధనలు చేసి వారిని ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దుతున్న ప్రధానోపాధ్యాయులు కే.దశంబాబు, ఆర్.వో.మోహనాచారి కృషిని బెక్కంటి శ్రీనివాసరావు అభినందించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న పరిశుభ్రత, విద్యార్థి కేంద్ర బోదన, రోజువారీ నిర్వహించే కార్యక్రమాలు, రికార్డులను ఆయన పరిశీలించారు. పాఠశాల హెచ్.ఎంలకు పలు సూచనలు చేశారు. మద్యాహ్నా భోజన రికార్డులను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్మాణంలో మరుగుదొడ్లను, వంటగదిని త్వరిత గతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని హెచ్.ఎంలను కోరారు.

## తేగడ ఉపాధ్యాయురాలికు దక్కిన గౌరవం

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండల పరిధిలోని తేగడ జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో హిందీ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న తురుమెళ్ల కళ్యాణికి అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ భద్రాద్రికొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లో కవులు, కళాకారులు, ప్రకృతి ప్రేమికులు, క్రీడాకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావే శానికి ఉపాధ్యాయురాలికి ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ఆమె జాతీయ స్థాయి సంకలనాన్ని గవర్నర్‌కు అందజేసి ఆయన ప్రశంసా పొందారు. కవియిత్రిగా, రచయిత్రిగా, వీడియో వ్యఖ్యతగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు గడించారు. గవర్నర్ ఆహ్వానం మేరకు హాజరై ఆయన ప్రశంసలు అందుకున్న ఆమెను మండల విద్యాశాఖ అధికారి పీ.వీ. రమణ, సహోపాధ్యాయులు జ్యోతి, జయమ్మ, మంజులవాణి, తేజ, సురేష్‌బాబు, యాదగిరి, శ్రీను, శ్రీధర్, గ్రామస్తులు అభినందించారు.

## దుమ్ముగూడెం గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసును నడపాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఎంతో పేరు ప్రతిష్టలు గాంచిన దుమ్మగూడెం గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం సరిగ్గా లేక గ్రామస్తులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ ఉన్నా అలంకార ప్రాయంగానే ఉందని దుమ్ముగూడెం గ్రామస్తులు తహసిల్దార్ అశోక్‌కుమార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. దీంతో స్పందించిన తహసిల్దార్ భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతితో మాట్లాడగా ... శుక్రవారం దుమ్ముగూడెం గ్రామాన్ని తహసిల్దార్ అశోక్, భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతిలు సందర్శించి బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. గ్రామస్తులు డిపో మేనేజర్‌కు గ్రామస్తులు ప్రయాణం సౌకర్యం లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయనకు విన్నవించారు. దీంతో స్పందించిన డిపో మేనేజర్ దుమ్ముగూడెం గ్రామానికి బస్సు సర్వీసును నడుపుటకు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం గిర్దావర్ కల్లూరి వెంకటేశ్వరరావు, పలువురు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ లోప రుగ్మతలపై విద్యార్థులకు అవగాహన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి 1 ఆశ్రమ పాఠశాలలోని చదువుతున్న విద్యార్థినిలకు అయోడిన్ లోప రుగ్మతలపై శుక్రవారం ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయోడిన్ లోప రుగ్మతల వారోత్సవాల సందర్భంగా అయోడిన్ లోపం వల్ల వివిధ దశల్లో కలిగే పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు. అయోడిన్ లోపం వలన గర్భస్రావం, మృతశిశువు జననం, తక్కువ బరువు గల శిశువును జన్మనివ్వడం, చెవిటితనం, మూగతనం, నరాల బలహీనత, మానసిక వికాస స్థంభన, మరుగుజ్జుతనం, జ్ఞాపకశక్తి నశించడం, థైరాయిడ్ గ్రంధివాపు, పరిణామాలు ఉంటాయని అయోడైజ్డ్ ఉప్పు వలన మంచి శారీరక, మానసిక ఆరోగ్యం, సరైన పెరుగుదల, చురుకుదనం, ఉత్సాహం, మంచి జ్ఞాపకశక్తి, చదువుల్లో వయస్సుకు దగ్గ ప్రతిభ చూపడం, తదితర లాభాలు ఉంటాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, ఏఎన్ఎం దుర్గాదేవి, పాఠశాల హెచ్.ఎం.సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.



# కబడ్డీ పోటీలకు కలెక్టర్‌ను ఆహ్వానించిన పీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*
రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలకు రావాల్సిందిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట దేవీప్రసన్న, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావులు ఆహ్వానించారు. ఐడీవోసీలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, హనుమంత్ రావు, రాంబాబు, సందుపట్ల శ్రీనివాస్, కొండా వెంకన్న, జానకీరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, బద్ది కిషోర్, పెద్దబాబు, కనకరాజులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలపై 28న కలెక్టర్ కార్యాలయం ముట్టడి



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*
రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, చంద్ర నరేంద్రకుమార్‌లు తెలిపారు. ఏఐకేఎస్ కార్యాలయం శేషగిరి భవన్‌లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. రైతులు తీసుకున్న పంట రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తోందని అన్నారు. అధికారం చేపట్టి ఏడాది కావస్తున్నా సరైన చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. రైతుబంధు స్థానంలో ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం ఊసే లేకుండా పోయిందన్నారు. ఈ సమావేశంలో ఏపూరి బ్రహ్మం, సలిగంటి శ్రీనివాస్, రాంచందర్, నరాటి రమేష్‌లు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపాల రుగ్మతల నివారణ దినోత్సవం



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*
స్థానిక మేదరబస్తీలోని 19వ వార్డులో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఉప్పులో అయోడిన్ శాతం ఎంత ఉంది, అయోడైజ్డ్ ఉన్న ఉప్పును తినడం వల్ల మన శరీరంలో కలిగే మార్పులపై విద్యార్థులకు వివరించారు. యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పాల్గొని ప్రపంచ ఆయోడిన్ లోపాల రుగ్మతల నివారణ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. మహిళలో గర్భధారణ సమయంలో, బాల్యంలోనే హానికరమని, అయోడిన్ లోపం వల్ల తీవ్రమైన ప్రభావాలలో శిశు మరణాలు అధికం అవుతాయని, అయోడిన్ లోపం వల్ల మెడలో వాపు కారణమయ్యే థైరాయిడ్ గ్రంథి విస్తీర్ణ లాంటి వ్యాధులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండి నరసింహారావు, యూపీహెచ్‌సీ సూపర్‌వైజర్ శారద, ఏఎన్ఎం అన్నపూర్ణ, హెచ్‌ఎం కుమార్ పాల్గొన్నారు.

# గవర్నర్‌ను కలిసిన వెదురు క్లస్టర్ డైరెక్టర్లు



*చంద్రుగొండ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*
మండలంలోని బెండాలపాడు గ్రామంలోఉన్న వెదురు ఉత్పత్తుల క్లస్టర్ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు శుక్రవారం కలెక్టరేట్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక చొరవతో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెదురు ఉత్పత్తుల స్టాల్‌ను గవర్నర్ సందర్శించి పరిశీలించారు. వెదురు ఉత్పత్తులను గవర్నర్ ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్పత్తుల తయారీలో ఎదుర్కొంటున్న సమస్యలను, కావాల్సిన సదుపాయాలను క్లస్టర్ చైర్మన్ ఈసం నాగభూషనం, డైరెక్టర్ దిశ కమిటీ సభ్యుడైన బొర్రా సురేష్‌లు గవర్నర్‌కు వివరించారు. స్పందించిన గవర్నర్ ప్రతిపాదనలతో కూడిన నివేదిక సమర్పించాల్సిందిగా కలెక్టర్‌కు ఆదేశించారు. తొలుత గవర్నర్‌కు క్లస్టర్ డైరెక్టర్లు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మల్లం కృష్ణయ్య, కారం అనేష్, దర్శ శ్రీను, పద్దం భద్రయ్య పాల్గొన్నారు.

# రూ.29 లక్షల అభివృద్ధి పనులకు కూనంనేని శంకుస్థాపన

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*





మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ, ఎదురుగడ్డ, గౌండ్ల రామవరం గ్రామాల్లో రూ.29 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్లు నిర్మాణానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీనగర్‌కాలనీ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఈజీఎస్, డీఎంఎఫ్‌టీ తదితర నిధులతో గడిచిన 11 నెలలకాలంలో కోట్లాది రూపాయల వ్యయంతో రోడ్లు, డ్రైన్లు నిర్మించడం జరిగిందని, ప్రతిపాదనలు పంపిన అభివృద్ధి పనులను త్వరలో అనుమతులు లభిస్తాయని అన్నారు. నూతనంగా శ్రీనగర్ పంచాయతీకి నిర్మించిన కార్యాలయంలో ప్రజలు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. సాయిబాబా గుడి వద్ద నిర్మించనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఆ ప్రాంత ప్రజలకు వరద ముంపు నుంచి నివారణ లభిస్తుందని అన్నారు. తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చలపతిరావు, పంచాయతీరాజ్ డీఈ రామకృష్ణ, ఎంపీవో శ్రీనివాస్, ఏఈ శివలాల్, నాయకులు పాల్గొన్నారు.

# రాజేష్‌ను అభినందించిన రాష్ట్ర గవర్నర్



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*
తన చిత్రాన్ని గీసి అందజేసినందుకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్థానిక చిత్రకారుడు రాజేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పర్యటనలో భాగంగా ఐడీవోసీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్‌కు రాజేష్ తాను ఆర్ట్ వేసిన చిత్రపటాన్ని గవర్నర్‌కు బహుకరించారు. అది చూసిన గవర్నర్ ఎంతో ఆనందపడి మంచిగా వేశావ్ అంటూ కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, డీపీఆర్వో హుస్సేన్, జిల్లా అధికారులు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రేపు హనుమాన్ చాలీసా విరాట్ పారాయణం

*చుంచుపల్లి, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*



విశ్వశాంతి కోసం ఈ నెల 27వ తేదీన హనుమాన్ ఛాలీసా విరాట్ పారాయణం, శ్రీఆదిత్య హృదయ శ్రీవిష్ణు, శ్రీలలిత సహస్రపారాయణం స్తోత్ర, 108 సార్లు శ్రీ హనుమాన్ ఛాలీసా పారాయణాన్ని స్థానిక మాస్టర్ ఈకే విద్యాలయం ప్రాంణంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హనుమత్ ఉపాసకులు వాసుదేవానంద భారతి స్వామి పాల్గొంటారని తెలిపారు. అదే విధంగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కూనంనేని, ఎస్పీ రోహిత్‌రాజులు పాల్గొంటారని చెప్పారు. సర్వజన సంక్షేమం కోసం తలపెట్టిన ఈ బృహత్తర పారాయణంలో అందరూ కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఎంజేపీటీ బాయ్స్ జట్టు ఘన విజయం



*చుంచుపల్లి, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*
జిల్లాలోని ఎంజేపీటీ చుంచుపల్లి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జిల్లా స్థాయి క్రీడలు మధిరలో అండర్ 17లో టెన్నికాయిట్ రెండవ స్థానం, రన్నింగ్ 400 మీటర్ల పరుగుపందెంలో మూడవ స్థానం, అండర్ 17 రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. వివిధ క్రీడల్లో



ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం జరిగింది. ఎంజేపీటీ ఆర్‌సీవో బ్యూలారాణి, ఏటీవో సరిత, డీడబ్ల్యూ శివ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. అతి తక్కువ సమయంలో మంచి కోచింగ్ ఇచ్చి విజయానికి కారణమైన కోచ్ , పీఈటీ సురేష్‌ని అభినందించారు.

# ప్రకృతి ఆశ్రమానికి మైక్ అందజేత

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*



స్థానిక బస్టాండ్ సమీపంలోని ప్రజాకవి జయరాజ్ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రకృతి ఆశ్రమానికి సింగరేణి అధికారులు హ్యాండ్ మైకను అందజేశారు. శుక్రవారం సాయంత్రం ఆశ్రమం కో ఆర్డినేటర్ సుగుణారావుకు దీనిని అందించారు. ఈ కార్యక్రమంలో జీయాలజీ డీవైజీఎం చంద్రమౌళి, ఇప్యూటీ జీఎం గోవర్ధన్, వీరాజు, శ్రీనివాస్, సుమన్‌లు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను దిగ్విజయం చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలి



మంచుపల్లి, అక్టోబర్ 25 - ప్రభాతవార్త: ఈ నెల 28వ తేదీ నుంచి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను దిగ్విజయం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రి పొంగులేటి అభిమానులు, ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, మహిళా జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్నలు పిలుపునిచ్చారు. విద్యానగర్‌లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్య నాయకులతో మాట్లాడారు. 28, 29, 30 తేదీల్లో ఈ పోటీలు ఉంటాయని, 28వ తేదీన సాయంత్రం పాత డిపో నుంచి ప్రకాశం స్టేడియం వరకు ర్యాలీ ఉంటుందని, అనంతరం పోటీలు ప్రారంభమవుతాయని, కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో గతంలో ఎన్నో క్రీడా పోటీలు నిర్వహించిన ఘనత ఉందని అన్నారు. మళ్లీ పీఎస్ఆర్ ట్రస్టు తరపున ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, తలుగు అనీల్, పరమేష్ యాదవ్, సుందర్‌రాజు, సుందర్‌లాల్ కోరి, బాలప్రసాద్ పాసి, లక్ష్మణ్ అగర్వాల్, హైమావతి, వాణిరెడ్డి, రమాదేవి, సుప్రియ, శాంతి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయం ప్రారంభం పట్ల హర్షం



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 25 - ప్రభాతవార్త: మండలంలోని శ్రీనగర్‌కాలనీ నూతన పంచాయతీ కార్యాలయం ప్రారంభం పట్ల స్థానికులు, నాయకులు హర్షంవ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయం ఏర్పాటుతో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేనికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఒల్లు పద్మ, లగడపాటి రమేష్, అన్వర్‌పాషా, సాంబశివరావు, పెదబాబు, పూనెం శ్రీను, గౌస్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



పాల్వంచ టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈనెల 28, 29, 30 తేదీల్లో జరిగే కబడ్డీ పోటీల వాల్ పోస్టర్‌ను పాల్వంచలో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, కొండ వెంకన్న, జానకీరెడ్డి, ముత్తయ్య, మహిపతి రామలింగం, సందుపట్ల శ్రీనివాస్, అయితా గంగాధర్, బద్ది కిషోర్, చింతా నాగరాజు, మిర్యాల కమలాకర్, విజయ్, నాగేశ్వరరావు, శ్రీలతా రెడ్డి, స్వాతిరెడ్డి, అరుణరెడ్డి, శశి, సదా, ఉపేందర్, రాంబాబు పాల్గొన్నారు.

## కొత్తగూడెం, పాల్వంచ, పరిసర గ్రామాల్లో 'కుడ' ఏర్పాటు

- జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- జంట పట్టణాల అభివృద్ధికి 'కుడ' దోహదపడుతుంది : ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త: కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ హెచ్ఎండీఏ తరహాలో కొత్తగూడెం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడ) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీవో నంబర్ 177 జారీ అయింది. కుడ ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన ఫలితంగా ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు పారిశ్రామిక ప్రాంతాలుగా రోజురోజుకు విస్తరిస్తున్నాయని, షెడ్యూల్ భూములు, సింగరేణి, ఇతర పరిశ్రమల భూములు ఎక్కువగా ఉండటంతో కుడ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందని అన్నారు.

## ప్రజాసమస్యలపైనే దృష్టిపెట్టాలి: ఎమ్మెల్యే పాయం



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25 : ప్రజాసమస్యలపైనే అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని, ప్రతిసమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం విప్పల సింగారం, కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అన్నిప్రభుత్వశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఇబ్బందులు పడకుండా వారి



సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ముందుండాలన్నారు. తొలుత గ్రామస్తులు పలు సమస్యలపై ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం అందజేశారు. అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ సమావేశంలో మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమనేతను సన్మానించిన కొత్వాల



పాల్వంచ టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమనేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. పాల్వంచ పర్యటనకు వచ్చిన కోదండరాంను మండల పరిధిలోని జగన్నాథపురం పెద్దమ్మతల్లి దేవాలయంలో పూజలు చేశారు. కొత్వాల ఆయనను దేవాలయం వద్ద ఘన స్వాగతం పలికి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, బానోత్ బాలాజీ, బాదర్ల జోషి, కామాచారిలు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ**

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ములకలపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త: నేడు అనగా శనివారం ములకలపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ ఎఇ బి నరేష్ శుక్రవారం ఒ ప్రకటనలో తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ములకలపల్లి ప్రధాన సెంటర్ మెయిన్ రోడ్డులో చెట్లు కొట్టించడానికి గాను 11కెవి పోగలపల్లి ఫీడర్ తిమ్మంపేట, పోగల్లపల్లి, చౌటిగూడెం, తాళ్ళపాయి, గుండాలపాడుతో పాటు 11కెవి ములకలపల్లి ఫీడర్ ములకలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని అన్నారు. శనివారం ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 1గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున విద్య ుత్ వినియోగదారులు సహకరించాలని ఎఇ కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీస్ నిధులకు మొండిచేయి



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీస్‌లకు రావాల్సిన సుమారు 50 కోట్ల నిధుల విషయంలో మొండిచేయి చూపుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసు శాఖలో కానిస్టేబుల్ స్థాయి నుంచి ఎస్పీ వరకు రెండున్నర ఏండ్ల నుంచి టీఏ, డీఏలు, సరెండర్ లీవ్స్, పీఆర్సీ, ఏరియర్స్, జీపీఎస్‌తో పాటు కొత్త పీఆర్సీ రావాల్సి ఉందని, ఒక్కొక్కరికి రూ.లక్ష నుంచి రూ.3 లక్షల పైగా సుమారు రూ.5 కోట్ల వరకు దాదాపు 1600 మందికి పైగా పోలీసులకు రావాల్సి ఉందని, గత ప్రభుత్వం బకాయిలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, తుంపూరి వీరభద్రంలు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తా



రుద్రంపూర్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త: కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శుక్రవారం రుద్రంపూర్‌లో కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మాట ముచ్చట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకునేలా సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు. యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు గూడెల్లి యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, హోంగార్డులు ఇలా అందరికీ వేతనాలు పెంచిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి కరుణాకర్, సాధిక్, మల్లెల రామనాథం, వల్లాల భరత్, నాగుల్ మీరా, రవి, చిట్టి ప్రసాద్, లత, షకీల్ పాల్గొన్నారు.

# నేడు కోర్టు భవన నిర్మాణాలకు భూమిపూజ




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

### -సబ్‌కోర్టును ప్రారంభించనున్న హైకోర్టు న్యాయమూర్తులు
### - డిప్యూటీ సిఎం కు లేని 'ప్రొటోకాల్' ఆహ్వానం

మధిర,అక్టోబర్25(ప్రభాతవార్త

మధిర పట్టణంలో నూతనంగా రూ.24కోట్ల అంచనాతో నిర్మాణం చేపట్టనున్న కోర్టులభవన నిర్మాణాలకు హైకోర్టు న్యాయమూర్తి,జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ పి.శ్రీసుధ శనివారం భూమిపూజ చేపట్టనున్నారు. ఈకార్యక్రమానికి జస్టిస్ నగేష్‌భీమపాక, జస్టిస్ ఖాజాశరత్‌లతో పాటు జిల్లా ప్రిన్సిపల్,సెషన్స్ జడ్జి జి.రాజగోపాల్‌లు హాజరుకానున్నారు. పాతకోర్టు భవనం శిథిలావస్థకు చేరడంతో పాటు మధిరలో సబ్‌కోర్టు ఏర్పాటుచేయాలని కోరుతూ సుధీర్ఘకాలంగా జరిగిన పోరాటం,ప్రభుత్వాలకు విన్నపాలు జరిగిన సంగతి విదితమే. రెండుదశాబ్దాలుగా మధిర న్యాయవాదుల విన్నపాలకు ఎట్టకేలకు రాష్ట్రంలో ఏర్పాటైన ప్రజాప్రభుత్వంలో డిప్యూటీసిఎంగా ఉన్న



మల్లుభట్టివిక్రమార్క తక్షణమే నిధులను మంజూరుచేయడంతో నూతన భవన నిర్మాణాల సమస్యకు పరిష్కారం లభించిందని చెప్పవచ్చు. అలాగే సబ్‌కోర్టు ఏర్పాటు అంశంపై జరిగిన న్యాయవాదుల ఆకాంక్షల విన్నపాలకు న్యాయశాఖతో పాటు హైకోర్టు సిజె సానుకూలంగా సమ్మతించడంతో పాటు సబ్‌కోర్టును మధిరకు మంజూరుచేయడంతో, తాత్కాలిక భవనంలో ఏర్పాటుచేయనున్న సబ్‌కోర్టును కూడా నేడు హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించనున్నారు. ఈమేరకు మధిర బార్‌ఆసోసియేషన్ న్యాయవాదులు జ్యూడిషియరీ సిష్టం పరిధిలో జిల్లా న్యాయమూర్తి సూచనలతో ఏర్పాట్లను చేపడుతున్నారు. శనివారం మధిరలో అధికారిక కార్యక్రమంలో పాల్గొననున్న న్యాయమూర్తులు ప్రసిద్ధ పవిత్రపుణ్యక్షేత్రం జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకోనున్నట్లు, అలాగే సిరిపురం గ్రామంలో పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓప్రయివేటు కార్యక్రమంలో ఒకరిద్దరు న్యాయమూర్తులు పాల్గొననున్నట్లు అనధికారిక సమాచారం.

**డిప్యూటీసిఎంకు లేని ఆహ్వానం :** మధిర నియోజకవర్గ కేంద్రంలో సుధీర్ఘకాలంగా హామీలకే పరిమితమైన కోర్టుభవన నిర్మాణం, సబ్‌కోర్టుఏర్పాటు అంశంపై ఎట్టకేలకు అనుమతులు,నిధులు మంజూరు చేసే క్రమంలో ప్రత్యేకచొరవచూపిన స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సిఎం మల్లుభట్టివిక్రమార్కకు భూమిపూజల కార్యక్రమానికి ఆహ్వానం లేదని తెలిసింది. కేవలం న్యాయవిభాగం పరిధిలోని, కొనసాగుతున్న అంశాలకు సంబందించి 'జ్యూడిషియరీ ప్రొటోకాల్' మేరకు హైకోర్టు న్యాయమూర్తులు,జిల్లా న్యాయమూర్తి తదితరులు మాత్రమే ప్రధానభూమిక నిర్వహించడం జరుగుతుందని న్యాయవాదులు వెల్లడించారు. కాగా ఈఅంశంపై అవగాహనలేక పోవడంతో కొన్నివర్గాల ప్రజల నుండి భిన్నాభిప్రాయాలు వెల్లడవుతున్నాయి.

# ప్రజల పక్షాన నిజాయితీగా పోరాడేది కమ్యూనిష్టులే

### -అధికారంలో ఉంటే బిఆర్ఎస్,కాంగ్రెస్‌ల తీరొక్కటే

మధిర,అక్టోబర్25(ప్రభాతవార్త

ప్రజల పక్షాన ప్రజల సమస్యలపై నిజాయితీగా నిస్వార్ధంగా పోరాటం చేసేది కమ్యూనిష్టులేనని సిపిఎం పార్టీ రాష్ట్రకమిటి సభ్యుడు పొన్నంవెంకటేశ్వరరావు అన్నారు. సిపిఎం పార్టీ మధిర మండల మహాసభ బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. సభకు ముఖ్యఅతిధిగా హాజరైన పొన్నం మాట్లాడుతూ దేశంలో కమ్యూనిష్టు పార్టీలు ఉండడం వలననే ఆపార్టీల నాయకత్వాలు నిస్వార్ధంగా నిజాయితీగా ప్రజలపక్షాన పోరాటాలు చేయడం వలననే దేశంలో పేద,మద్యతరగతివర్గాలు, కార్మికులు,కర్షకులు,నిరుద్యోగులు,మహిళల హక్కులు కాపాడబడుతున్నాయని అన్నారు.



ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన పార్టీలు అధికారంలో లేనప్పుడు ఒకలా,ఉన్నప్పుడు ఒకలా మాట్లాడడం పరిపాటిగా మారిందన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు,వాగ్ధానాలపై నాన్చుడుధోరణిని అవలంభించిందని, ఇదే రీతిలో ప్రజామద్దతుతో అధికారంలోకి వచ్చినట్లు చెప్పుకుంటున్న కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరుహామీల అమలులో మాటతప్పిందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, మహిళలకు పింఛన్లు, రైతులకు రుణమాఫీ విషయంలో వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపనీయంగా పేర్కొన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ది కార్యక్రమాలకు సంబందించి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం చేస్తున్నప్రకటనలు కల్పిస్తున్న ఆశలు అడియాశలు చేయకుండా నిబద్దతతో కార్యరూపంలోకి తీసుకురావాలని అన్నారు. ప్రజలకోసం పనిచేసేందుకు సిపిఎంపార్టీ ఎప్పుడు ముందుంటుందని, అలాగే అవసరమైతే ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఉద్యమపోరాటాలు చేసేందుకు కూడా వెనకాదన్నారు. రానున్న స్థానికసంస్థలు,పంచాయితీలు, మున్సిపాలిటీ ఎన్నికలకు పార్టీశ్రేణులను సిద్ధం చేసేందుకు గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తున్నామన్నారు. ఊట్లశంకర్‌రావు, దొంతివీరాచారి, వెంకాయమ్మల అధ్యక్షతన జరిగిన ఈసభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండిరమేష్,చింతలచెర్వుకోటేశ్వరరావు,శీలంనర సింహారావులతో పాటు పలువురు పాల్గొన్నారు. సభకు ముందు పార్టీ శ్రేణులు గ్రామంలో కోలాటకళాకారులతో భారీ ప్రదర్శనను నిర్వహించారు.

## అద్దంకి' మృతి పార్టీకి తీరనిలోటు

మధిర,అక్టోబర్25(ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకనిగా ఉన్న మధిర పట్టణం సమతాకాన్వెంట్ ప్రాంతానికి చెందిన అద్దంకివెంకట్రామయ్య శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాసవిడిచారు. ఈయన తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి విధేయునిగా ఉన్నారు. ఈయన మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డి రామనాధంతో పాటు కౌన్సిలర్‌లు నాగసులోచన, వంకాయలపాటి నాగేశ్వరరావు,,నాయకులు శేఖర్‌బాబు,మైనీడిజగన్,ముంగిపుల్లయ్య,గోపి తదితరులు ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి నివాలులర్పించారు. వెంకట్రామయ్య లాంటి కార్యకర్త,నాయకుడు మృతిచెందడం పార్టీకి తీరనిలోటన్నారు. ఆయన కుటుంబసభ్యులకు తమ సంతాపాన్ని సానుభూతిని ప్రకటించారు. అద్దంకి వెంకట్రామయ్యకు ఇరువురు కుమారులు, నలుగురు కుమార్తెలున్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా 'సైదులు'

మధిరరూరల్,అక్టోబర్25(ప్రభాతవార్త



సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శిగా మందాసైదులును తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో జరిగిన మండల మహాసభలో ఈమేరకు సైదులుకు బాద్యతలను అప్పగించేందుకు పార్టీ తీర్మాణం చేసింది. గడిచిన మూడేళ్ళుగా మండలబాద్యతల నిర్వహణలో, ప్రజాసమస్యలపై పార్టీపిలుపులో బాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఇతర అంశాల మేరకు సైదులుకు మరోమారు బాద్యతలను అప్పగించడం జరిగినట్లు పార్టీనాయకులు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకునేలా రానున్న స్థానికసంస్థలు,పంచాయితీ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేస్తానని, మండలంలో పార్టీ బలోపేతంపై దృష్టిసారించి నాయకులు,కార్యకర్తలు, గ్రామకమిటీలతో సమన్వయంగా ముందుకు సాగుతానని సైదులు తెలిపారు.

## ఘనంగా లింగాల కమల్‌రాజ్ జన్మదిన వేడుకలు



మధిరరూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

ఖమ్మం మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ జన్మదిన వేడుకలను శుక్రవారం బీఆర్ఎస్ మధిర పట్టణ, యువజన విభాగం ఆధ్వర్యంలో ఆర్కేఫౌండేషన్, మదర్‌థెర్సి ఫౌండేషన్ మానసిక వికలాంగుల సేవ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్‌ను మాజీ ఏఎంసీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అరిగె శ్రీనివాసరావు, రావూరి శ్రీనివాసరావు, అయిలూరి ఉమామహేశ్వర్‌రెడ్డి, పరిశా శ్రీనివాసరావు, అబ్బూరి రామన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు నూరుశాతం వ్యాధినిరోధక టీకాలు వేయాలి



ఎర్రుపాలెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

పిల్లలందరికి నూరుశాతం వ్యాధినిరోధక టీకాలు వేసేలా కృషిచేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందూనాయక్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఐఎల్ఆర్‌ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాల ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యమంలో మాటూరుపేట, బనిగండ్లపాడు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వీరబాబు, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ శశిపూర్ణ, జిల్లా వ్యాక్సిన్ నిర్వహణ అధికారి రమణ, వైద్యసిబ్బంది కాంతమ్మ, సదాశివరావు, రమేష్, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్యశిబిరం



ఎర్రుపాలెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో శుక్రవారం శ్రీసత్యసాయి సేవ సమితి ఖమ్మంజిల్లా ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 34పశువులకు గర్భదారణ, 25పశువులకు నట్టల మందు, 11పశువులకు జనరల్ వైద్యసేవలు అందించారు. అలాగే 750గొర్రెలకు క్యాల్షియం మందు త్రాగించారు. అనంతరం తక్కెళ్లపాడు శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలోని గోశాలలో గోవులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్లపాడు, సిరిపురం పశువైద్యాధికారులు డాక్టర్ కృష్ణారెడ్డి, ఉమ, గోపాలమిత్రలు, సత్యసాయి సేవాదళ్ ఆర్గనైజర్ భాస్కర్‌రావు, కృష్ణమూర్తి, కుడుముల వెంకట్రామిరెడ్డి, కుర్రా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలి





- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ

పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యత

ఖమ్మం బౌద్దస్తూపం అభివృద్ధితో పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎడ్యుకేషన్ టూర్ నిర్వహణను మెచ్చుకున్న గవర్నర్

కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ప్రముఖులు, కళాకారులు, రచయితలు, క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించిన గవర్నర్

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలని, ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఖమ్మం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి జిల్లా అధికారులు, ప్రముఖులు, కళాకారులు రచయితలు క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు. ఖమ్మం జిల్లా ప్రాముఖ్యం సంస్కృతి, సాంప్రదాయాలు,వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు తెలియజేశారు.

ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య లాగే తాను పర్యావరణవేత్తగా తన కెరియర్‌ను ప్రారంభించానని, ప్రకృతి దైవంతో సమానమనే భావన మన అందరిలో ఉండాలని, ధర్మోరక్షిత:రక్షిత: నినాదం ప్రకారం పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఖమ్మం జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేయడం చాలా బాగుందని, కొత్తగూడెం జిల్లాలో పాఠశాలల్లో మెడిసినల్ మొక్కలు పెంచుతున్నారని, ఖమ్మం జిల్లాలోను ఇది అమలు చేయాలని గవర్నర్ సూచించారు. జిల్లాలోని ప్రతి ఇంటిలో మొక్కలు పెంచాలన, చెట్లు మన జీవనానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఖమ్మం జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో అవకాశం ఉందని, సార్‌నాథ్‌లాగా బౌద్దస్తూపం అభివృద్ధి కావాలని అనేక మంది పర్యాటకులు జిల్లాకు రావాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఖమ్మంజిల్లాలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఎడ్యుకేషనల్ టూర్ చాలా బాగున్నాయని, క్షేత్రస్థాయి పర్యటనలతో పిల్లలు పాఠ్యపుస్తకాల కంటే మెరుగ్గా నేర్చుకుంటారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల ఎడ్యుకేషన్ టూర్ నిర్వహించాలని గవర్నర్ సూచించారు. డబ్బుతో మాత్రమే అభివృద్ధి సాధ్యంకాదని, సమయం, మంచి విజన్, చిత్తశుద్ధి అవసరమన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక పురావస్తు శాఖ ప్రదేశాలు, దేవాలయాలు, స్టెప్ వెల్స్ ఉన్నాయని అన్నారు. ప్రకృతి నుండి వచ్చే భారీ వర్షాలు, విపత్తులను మనం ఎవరం ఆపలేమని, విపత్తుల సమయంలో ప్రాణనష్టం తక్కువగా జరిగే విధంగా, వరద ప్రభావితప్రాంతాల ప్రజలకు చేపట్టిన పునరావాస చర్యలు, ప్రజలు పరిహారం సకాలంలో అందజేసి ఆదుకున్న విధానం అభినందనీయమని గవర్నర్ కొనియాడారు. వరదలు వంటి విపత్తు సమయాలలో ప్రజలు ఆదార్‌కార్డు, పాన్‌కార్డు, చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు కోల్పోతారని,వాటిని ప్రజలకు త్వరగా అందించేందుకు ప్రత్యేకంగా క్యాంప్‌లు నిర్వహించడం పట్ల కలెక్టర్‌ను గవర్నర్ అభినందించారు. ఖమ్మంజిల్లాను దారిద్ర్యరేఖ నుంచి పైకి తీసుకొచ్చే లక్ష్యంలో అధికారులు,ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు, భాగస్వాములు కావాలన్నారు. విద్య, వైద్య, రంగాలలో జిల్లా మెరుగైన స్థానంలో ఉందని అన్నారు. జిల్లాలో మరోసారి పర్యటించినప్పుడు ప్రముఖులతో పర్యాటక ప్రాంతాలను పరిశీలిస్తానని గవర్నర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసినందుకు రాష్ట్ర గవర్నర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో యువకులైన కలెక్టర్లు ఉండటం అదృష్టమని వారి నాయకత్వంలో జిల్లాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో పాలేరు రిజర్వాయర్, బౌద్దస్తూపం, కిన్నెరసాని, కెటిపిఎస్ మొదలైన అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని రాబోయే కాలంలో గవర్నర్‌కు అందుబాటులో ఉన్న సమయంలో మరోసారి జిల్లాలో పర్యటించి వీటిని సందర్శించాలని ఎంపీ కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో డెంగ్యూ, అనీమియా కేసులు అధికంగా నమోదయ్యేవని, గత కొన్ని సంవత్సరాలుగా తీసుకున్న చర్యల వల్ల నేడు గణనీయంగా తగ్గించామని, అనీమియా కేసులను గత మూడు సంవత్సరాలుగా ఆరు వంతుల వరకు తగ్గాయని తెలిపారు. డెంగ్యూ కేసుల నివారణకు జిల్లాలో తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఖమ్మం ఆసుపత్రిలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసేందుకు డయాగ్నోస్టిక్ హబ్ ఏర్పాటు చేశామని, పరీక్షలు నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా శాంపిల్స్ కలెక్షన్ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం క్రింద రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ ముందుగానే గుర్తించి అవసరమైన శిక్షణ అందించామన్నారు. జిల్లాలో 1512 ప్రభుత్వ పాఠశాలల్లో 1,53.967 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 31కోట్లతో పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన విద్యార్థులకు అవసరమైన గైడెన్స్ అందించేందుకు జిల్లా అధికారులు ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తున్నారని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు రుణాలు అందిస్తూ వారు లాభసాటిగా వ్యాపారాలు నడిపించేలా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలో 20వేల మంది మహిళా సంఘాల సభ్యులతో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని అన్నారు. మహిళలతో పాల వ్యాపారం చేయించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో రాబోయే3 సంవత్సరాల్లో మిర్చిసాగు విస్తరణకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో మిర్చి చిల్లింగ్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అధికంగా ఆయిల్‌పామ్ సాగు ఖమ్మం జిల్లాలో ఉందని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయిల్‌పామ్ పంట సాగు ప్రోత్సహిస్తున్నామని అన్నారు. సెప్టెంబర్ నెలలో భారీ వరదల వల్ల ఖమ్మం జిల్లా ఇబ్బందిపడిందని, 50వేల ప్రజలుప్రభావితం అయ్యారని, 38వేలకు పైగా ఎకరాల్లో పంట దెబ్బతిందని కలెక్టర్ తెలిపారు.

ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది చేసిన కృషి కారణంగా వారం రోజుల్లో వరద ప్రభావిత ప్రాంతాలలో పునరుద్దరణ చేశామని, రికార్డు సమయంలో బాధితులకు నష్ట పరిహారం అందించామని అన్నారు. అనంతరం అంతర్జాతీయ క్రీడాకారిణి పవిత్రచారీ, అంతర్జాతీయ సెయిలర్‌పి.అఖిల్, స్టేజి ఆర్టిస్ట్ తాటి కొండల నరసింహారావు, కేంద్ర సాహిత్య ఆకాడమీ సభ్యులు, కవి ప్రసెన్, సాహిత్య సీనియర్ ఆర్టిస్ట్ ఎన్.రవి, కవి మువ్వా శ్రీనివాసరావు, వ్యాఖ్యాత తెలుగు టెక్స్‌బుక్ రచయిత కన్నెగంటి వెంకటయ్య, కవి, డ్రైవర్ అఫ్ ఫ్రంట్‌అవార్డు గ్రహిత ఇబ్రహీం నిర్గున్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత పేసర ప్రభాకరరెడ్డి, సీనియర్ డ్యాన్స్ మాస్టర్ ఆచార్యఎస్.మాధవరావులతో గవర్నర్‌కు తాము సంబంధిత రంగాల్లో అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, జెడ్పి సిఈవో దీక్షారైనా, డిఆర్‌వో సన్యాసయ్య, డిఈవో సోమశేఖరశర్మ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 21న మాదిగలు హైదరాబాదుకు తరలిరావాలి

(మొదటి పేజీ తరువాయి..)



మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత స్థానిక జెడ్పీసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహంనుంచి డప్పు వాయిద్యాలతో మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికారు. భారీ ప్రదర్శనతో టీఎన్జీవోస్ భవన్‌కు వేలాదిగా చేరుకున్నానంతరం మహాసభను ఉద్దేశించి మంద కృష్ణ మాదిగ ప్రసంగించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సునీల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ,ఎబిసిడిల అమలు చేయించుకోవడం కోసం వచ్చేనెల 4నుంచి మాదిగలు మండల కేంద్రాల్లో భారీ ఎత్తున ధర్నాలు, 16 నుంచి రథయాత్ర నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. డిఎస్సీ,అసిస్టెంట్ ఇంజనీర్స్ పోస్టుల భర్తీలో, ఎంబిబిఎస్ సీట్లు కేటాయింపులో మాదిగ బిడ్డలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఏబిసిడి వర్గీకరణ అమలు చేయకపోతే ఇక ముందు జరిగే గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల భర్తీలోను మాదిగలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగాల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయకపోవడంతో మాదిగ బిడ్డలు విద్యా, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని తెలియజేశారు. సీఎం సీటు కాపాడుకోవడం కోసమే సీఎం రేవంత్‌రెడ్డి సుప్రీంకోర్టు తీర్పును అమలుచేయకుండా కమిటీల పేరుతో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. తమ వాటా తెచ్చుకునేంతవరకు మాదిగలు తమ పోరాటాన్ని అప్రమత్తంతో కొనసాగించాలని పిలుపునిచ్చారు. సభానంతరం మందకృష్ణ మాదిగను ఉద్యోగులు, జర్నలిస్టులు గజమాలతో,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు దేవేంద్ర ప్రసాద్, గుండపాక నరసయ్య, కొత్తపల్లి గురుప్రసాద్, సుధాకర్, జిమ్మిశ్రీనివాస్, జమలయ్య, రత్న, మహర్షి, ఎంజెఏఫ్ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి,ఎమ్మెస్ ఎఫ్, విహెచ్పిఎస్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సభలో ప్రముఖ టీవీ సింగర్ మోదుగు గోవిందరావు, పమ్మి రవి తదితర కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు, డప్పు నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# భద్రాద్రిలో గవర్నర్ పర్యటన విజయవంతం

**-రామయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గవర్నర్**
**-తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా వార్డులను ప్రారంభించిన గవర్నర్**
**-భారీ బందోబస్తు నడుమ సాగిన గవర్నర్ పర్యటన**

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ భద్రాచలం పర్యటన శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు సమీక్షించారు. గురువారం సాయంత్రం బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో ఐటీసీ గెస్ట్‌హైస్‌కు చేరుకున్న గవర్నర్ రాత్రి అక్కడే బస చేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు ఐటీసీ గెస్ట్ నుంచి భద్రాచలం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి బయలుదేరే ముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. భారీ భద్రత బందోబస్తు నడుమ దేవస్థానానికి చేరుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న గవర్నర్ భద్రాద్రి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అర్చకస్వాములు గవర్నర్ తలకు వరివట్టెం కట్టి వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం పలికారు. ముందుగా దేవస్థానంలోని బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాద్రి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలోకి చేరుకుని శ్రీస్వామి మూలవరులను దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మితాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు శాలువాతో సత్కరించి వేదాశీర్వచనం అందజేశారు. అదేవిధంగా దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి శ్రీస్వామి వారి మెమోంటోను బహూకరించారు. స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ వెంట మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు బలరాంనాయక్, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావులు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ఆర్డీవో దామోదర్‌లు ఉన్నారు.

**-తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా వార్డులను ప్రారంభించిన గవర్నర్**



మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలలోని చిన్నారుల నుంచి మొదలుకుని పెద్దవారి వరకు సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధిని అరికట్టుటకు అన్ని చర్యలు చేపడుతామని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హామీ ఇచ్చారు. శుక్రవారం పట్టణంలో మార్కెట్ సెంటర్ వద్ద రూ.46లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 20 పడకల తలసేమియా, సికిల్స్ఎల్ ఎనీమియా వార్డును మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, ప్రిన్సిపల్ సెక్రటరి టూ గవర్నర్ వెంకటేష్, జాయింట్ సెక్రటరిటూ గవర్నర్ భవాని శంకర్, సీఎస్ కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన ప్రారంభించారు. తలసేమియా, ఎనీమియా వార్డును ఆయన ప్రారంభించారు. తలసేమియా, ఎనీమియా వార్డును ప్రారంభించడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు పలువురు అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ .. గిరిజన ప్రాంతంలో వైద్య సేవలను అభివృద్ధి పరుచుటకు భద్రాచలం ఏరియా ఆసుపత్రిని కేంద్రం నిధుల నుంచి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి పరుచుటకు కేంద్రం నిధులు నుంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి పరుచుటకు ప్రతిపాదనలు పంపడం పట్ల ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం వార్డులను పరిశీలించి 21 సంవత్సరాల నుంచి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వెంట రామమ్మ, ప్రవర్ష, ఇందు, సంపత్, కార్తికేయ నెలకు ఒకసారి రక్తం ఎక్కించుకుంటూ జీవితం కాపాడుకుంటున్న వారిని పరామర్శించి నూతన దుస్తులను బహూకరించారు. తదుపరి రక్తనిధి కేంద్రంను సందదర్శించి తలసేమియా, సికిల్‌సెల్ అనీమియా వ్యాధి నిర్ధారణ పరికరాలు అందజేస్తున్న ఐఆర్‌సీపీఎస్‌పీడీ వారిని అభినందించారు. తలసేమియా, సికిల్‌సెల్ అనీమియా వ్యాధిగ్రస్తులకు వైద్య సదుపాయాలు మెరుగుపరుస్తామని ఆరోగ్యశ్రీ పథకంలో నమోదు చేయడానికి అర్హత పొందినందున తప్పనిసరిగా మారుమూల ప్రాంత గిరిజన కుటుంబాలలో సికిల్‌సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించి తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. 2022 సంవత్సరం ఏప్రిల్ 11న కేంద్రాన్ని సందర్శించి తలసేమియా, సికిల్‌సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించి తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. 2022 సంవత్సరం ఏప్రిల్ 11న గత గవర్నర్ తమిళసైసౌందరరాజన్ తెలంగాణ రాష్ట్ర గిరిజన అభివృద్ధి కొరకు వార్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ సహకారంతో పూర్తి చేసిన భవనాన్ని గిరిజనుల సౌలభ్యం కొరకు తన చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్, ఐఆర్‌సీఎస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు, సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీఈ హరీష్, ఏఈ శ్రీనివాస్, ఐఆర్‌సీఎస్ సంస్థ సభ్యులు రాములు, సూర్యనారాయణ, భాను ప్రసాద్, రాజారెడ్డి, కామేశ్వరరావు, పాకాల దుర్గాప్రసాద్, ఎం.వీ.ఐ.పుల్లయ్య, అబ్రహం, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**-భారీ బందోబస్తు నడుమ సాగిన గవర్నర్ పర్యటన**

శుక్రవారం భద్రాచలంలో గవర్నర్ పర్యటన భారీ బందోబస్తు నడుమ సాగింది. భద్రాచలం సరిహద్దు ప్రాంతాన్ని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు కావడంతో గత మూడు రోజుల నుంచే భద్రాచలం సరిహద్దుల్లో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానితులను ఆపి ఆరా తీశారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అనునిత్యం పర్యవేక్షించారు. గవర్నర్ పర్యటించే రహదారుల వెంబడి పోలీసు సిబ్బందిని నియమించారు. పర్యటనకు ముందుగా ట్రయల్ రన్‌ను సైతం నిర్వహించారు. గవర్నర్ పర్యటన విజయవంతం కావడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## ఘనంగా బోడెపూడి ట్రస్ట్ మూడవ వార్షికోత్సవ వేడుకలు

**తలసేమియా పిల్లలకోసం రక్తదానం, అన్నదానం**

కార్పొరేషన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



బోడెపూడి రాజా పుట్టినరోజుతో పాటు బోడెపూడి ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా పిల్లల కోసం 100 మందితో రక్తదానం శిభిరం, 3000 మందికి అన్నదాన కార్యక్రమం ఖమ్మం పాత బస్టాండ్ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిధిగా ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్, ఖమ్మం ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎండి ముస్తఫా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకుడు రామ్‌రెడ్డి బోడెపూడి రాజా మిత్రబృందం పాల్గొని సరదాగా బోడెపూడి రాజా డాన్స్ కూడా చేసి ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## యస్‌బిఐటిలో ముగిసిన ఐదు రోజుల కమ్యూనికేషన్ సాఫ్ట్ స్కిల్స్‌శిక్షణలు

ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:



ఉద్యోగ సాధనలో విద్యతో పాటు కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ ప్రాముఖ్యమని యస్‌బిఐటి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. విద్యార్డులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్‌పై పటు సాధించాలని తద్వారా అత్యధిక ప్లేస్‌మెంట్స్ పొందగలరని వారు తెలిపారు. గత ఐదు రోజులుగా విద్యార్డులకు ఎఫెక్టీవ్ కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి తెలిపారు. గ్రూప్ డిస్కషన్స్ రీడింగ్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్ సెల్ఫ్ ఇంట్రోడక్షన్ ఇంటర్వ్యూస్కిల్స్‌పై అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. బహుళజాతి కంపెనీలలో క్లైంట్స్‌తో సంభాషించుటలో భావవ్యక్తీకరణ కీలకమని వారు తెలిపారు. వివిధ బహుళజాతి కంపెనీ ఉద్యోగులకు శిక్షణను ఇచ్చిన అనుభవం కలిగిన ట్రైనర్ ఆతోషిరాయ్ ద్వారా తమ విద్యార్డులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ కల్పించాలమని, తద్వారా తమ విద్యార్డులలోని ఇన్ఫిరియారటీని తగ్గించగలిగామని కళాశాల ప్రిన్సిపల్ డా.రాజ్‌కుమార్ తెలిపారు. గ్రూప్‌గా ఉన్నప్పుడు అందరిలో తమ భావాని వ్యక్తీకరించడం, స్టేజ్ ఫియర్‌ని ఎదుర్కోవడం వంటి కీలక అంశాలపై విద్యార్డులచే ప్రెజెంటేషన్ ఇప్పించామని వారు తెలిపారు. అనంతరం ట్రైనర్ ఆతోషిరాయ్‌ను వారు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివప్రసాద్, డా.యన్.శ్రీనివాసరావు, డా.కె.అమిత్ బింధాజ్, డా.జె.రవీంద్రబాబు, టిపిఓ యన్.సవిత, కోఆర్డినేటర్ జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్‌ను తిలకించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ

ఖమ్మం,అక్టోబర్ 25, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై వివిధ శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్‌ను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ సందర్శించి తిలకించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్‌కు చేరుకొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కలెక్టరేట్ ఆవరణలో ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్‌లను సందర్శించి తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ వివిధ శాఖల ద్వారా ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలను రాష్ట్ర గవర్నర్‌కు వివరించారు. పర్యాటక ప్రదేశాలపై సమాచారశాఖ, జిల్లా పర్యాటకశాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గవర్నర్ పరిశీలించారు. జిల్లాలోని జాఫర్‌బావి, ఖమ్మం ఖిల్లా, లకారం లేక్ సస్పెన్షన్ బ్రిడ్జి, వైరా లేక్, పాలేరు రిజర్వాయర్, బోటింగ్ నేలకొండపల్లిలోని బుద్ధస్థూపం,జమలాపురం వెంకటేశ్వంస్వామి



టెంపుల్, కూసుమంచి శివాలయం, కనకగిరి రిజర్వ్‌ఫారెస్ట్ మొదలగు పర్యాటక ప్రదేశాల వివరాలను కలెక్టర్ వివరించారు. వ్యవసాయశాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్‌లో పంట రుణమాఫీ, డ్రం సీడర్ పద్దతిలో వరిసాగు, సేంద్రీయ వ్యవసాయం, హెల్త్ బెనిఫిట్స్ ఆఫ్ మిల్లెట్స్, ఆయిల్‌ఫామ్ మొక్కల పెంపకం, రైతులకు కలిగే ప్రయోజనాలు తెలుపుతూ ప్రదర్శించిన వాటిని గవర్నర్ పరిశీలించి అభినందించారు.గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వోకేషనల్ ట్రైనింగ్ శిక్షకులు, విద్యార్థినిలు తయారుచేసిన చేతి వృత్తులను,



ఇందిరా మహిళా శక్తి వారి చాగంటి లావణ్య మిల్లెట్ స్నాక్స్, సంచార విజ్ఞాన శాస్త్ర ప్రయోగ శాల ప్రదర్శనను గవర్నర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంటేశం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, డిఎఫ్ఓ సిద్దార్థ విక్రమ్‌సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సోమశేఖరశర్మ, సంబంధితశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న సన్నకారు రైతులకు మునగసాగు ఒక వరం

**-మునగ సాగుపై రైతులకు**

**అవగాహనా సదస్సు**

అశ్వాపురం,అక్టోబర్25,(ప్రభాతవార్త). భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాలమేరకు మండలపరిధిలోని మొండికుంట క్లస్టర్ రైతువేదికలో రైతులకు మునగ సాగుపై మణుగూరు ఎడిఎ తాతారావు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో అనుసంధానం చేసిన మునగసాగుకు గుంతలు తీసేందుకు, మొక్కలకు, ఎరువులకు, మొక్కల పరిశీలన మరియు సంరక్షణ కొరకు వెచ్చించే ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. రైతు స్వయంగా మొక్కలు



పెంచితే, విత్తనాలకు 2000రూపాయలు, ప్లాస్టిక్ బ్యాగులకు1000రూపాయలు, ఎరువులు విత్తన శుద్ధికోసం 500రూపాయలను ఉపాధి హామీ నిధుల ద్వారా ప్రభుత్వం రైతులకు చెల్లింస్తుందని తెలిపారు. విత్తనదశ నుండి మునగ కాయలు దిగుబడి వచ్చేంతవరకు వివిధ దశలలో రైతులు చేపట్టాల్సిన పనుల గురించి వివరించారు. అంతేకాకుండా, లోతట్టు ప్రాంతాల భూములు కోతలకు గురికాకుండా వుండేందుకు వెదురు సాగు చేయాలని తెలిపారు. వెదురు వలన అనేక లాభాలు వున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో రైతులు సర్గం బాలనర్సయ్య, కుమ్మరి భిక్షపతి, కమటం వెంకన్న, సర్గం వీరరాఘవులు, గొడుగు వెంకన్న, తుప్పతూరి రాములు, దేవరపు శ్రీను, క్లస్టర్ ఏఈఓ రమాదేవి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అమృత, పంచాయతీ ఇంచార్జ్ సెక్రటరీ తౌఫిక్ పాషా, పంచాయతీ గుమస్తా యెడెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అయోడిన్ ఉప్పు వాడకంపై అవగాహన

**మండలంలో వైద్యశిబిరాలు**

పినపాక, అక్టోబర్ 25, (ప్రభాతవార్త)



మండల పరిధిలోని పినపాక, జానంపేట ప్రాథమిక కేంద్రాల వైద్యులు దుర్గాభవాని, శృతిల ఆధ్వర్యంలో జానంపేట, ఎల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు శుక్రవారం ఏర్పాటు చేశారు. ప్రజలకు, గర్భిణులు, పిల్లలకు అయోడిన్ ఉప్పు వాడకం వల్ల కలిగే ఆరోగ్య లాభాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని, అనారోగ్య సమస్యలు తలెత్తినపుడు ప్రభుత్వ వైద్యశాలలను సంప్రదించి వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు అయోడైజ్డ్ ఉప్పు వాడడం వల్ల శిశువుల ఎదుగుదల ఆరోగ్యవంతంగా ఉంటుందని సూచించారు. ప్రజలు తమ ఆవాస పరిసరాల్లో మురుగు నీరు, వృథానీరు చేరకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యురాలు దుర్గాభవాని ఆధ్వర్యంలో ఎల్చిరెడ్డిపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి

**-ఇద్దరు యువకుల మృతితో కొత్తనారాయణరావుపేటలో**

**అలుముకున్న విషాధఛాయలు**

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) : దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్నఆర్లగూడెం గ్రామసమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా మరో యువకుడు గాయాల పాలై చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తనారాయణరావుపేట గ్రామానికి చెందిన పాయం జంపన్న(21), కొముురం వీర్రాజు (27) అనే ఇద్దరు యువకులు పల్సర్ ద్విచక్రవాహనంపై గురువారం మండల కేంద్రం లక్ష్మీనగరం పనుల నిమిత్తం వచ్చి తిరిగి ఇంటికి వెళ్ళే క్రమంలో పాయం జంపన్న ద్విచక్రవాహనం నడుపగా కొముురం వీర్రాజు వెనకాల కూర్చొని వెళ్తున్నారు. ఈ క్రమంలో చిన్నఆర్లగూడెం గ్రామశివారులో ద్విచక్రవాహనం మూలమలుపు వద్ద అదుపు తప్పి కింద పడ్డారు. దీంతో పాయం జంపన్నకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందగా గాయాలపాలైన కొముురం వీర్రాజును 108 ద్వారా భద్రాచలం చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గురువారం రాత్రి కొముురం వీర్రాజు కూడా మృతిచెందాడు. దీంతో కొత్తనారాయణరావుపేట గ్రామంలో ఇద్దరు యువకులు మృతిచెందడంతో ఆ గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. కేవలం జంపన్న మోటార్ సైకిల్‌ను అతివేగంగా నడిపి అదుపు చేయలేక రోడ్డుపై పడిపోవడంతో గాయాల పాలై మృతిచెందినట్లు జంపన్న తండ్రి పాయం రామ్మూర్తి దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విస్తృతంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

సారపాక, (ప్రభాతవార్త) : భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో సుమారు 50లక్షల సభ్యత నమోదు పూర్తి చేయాలనే సంకల్పంతో శుక్రవారం బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఫోన్ ద్వారా ప్రాథమిక సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గుగులోత్ బాలునాయక్, మండల అధ్యక్షుడు బీరక సాయి, శ్రీను మండల మాజీ అధ్యక్షుడు చుక్కపల్లి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ టేకు కలప పట్టివేత

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) : దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని చర్ల మండలం బోధనెల్లి గ్రామ సమీపంలో అక్రమంగా దాచి ఉంచిన 15 టేకు దిమ్మలను దుమ్ముగూడెం అటవీ రేంజ్ అధికారి కమల ఆధ్వర్యంలో శుక్రవారం సిబ్బంది దాడి చేసి స్వాధీన పరుచుకున్నారు. అక్రమ కలపను దాచి ఉంచారనే సమాచారంతో అటవీ శాఖ అధికారులు ఈ దాడులు నిర్వహించారు. స్వాధీన పరుచుకున్న 15 టేకు కలప దిమ్మలను భద్రాచలంలో ఫారెస్టు డివిజన్ ఆఫీస్‌కు తరలించారు.

# బియ్యం, నిత్యావసరాలు వితరణ

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :



పట్టణానికి చెందిన పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో వృద్దులకు, దివ్యాంగులకు బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమానికి దుర్గాస్వీట్స్ యజమాని బిర్రు సుధాకర్ సహకరించగా ఆయన చేతులమీదుగా పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా డా. భానుప్రసాద్ దంపతులు హాజరయ్యారు. కార్యక్రమంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షుడు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ సభ్యులు కోటా ప్రభాకర్‌రావు, కలిశెట్టి శ్రీనివాసరావు, మారం ఈశ్వర్‌రెడ్డి, రాణి, ప్రకాష్, పున్నమయ్య, నాని, కుమారి, పాల్గొన్నారు.

# ఇన్‌ఫార్మర్ నెపంతో హత్య

చర్ల, (ప్రభాతవార్త) :



ఛత్తీస్‌ఘడ్‌లోని సుక్మా జిల్లా కిస్టారం పోలీసు స్టేషన్ పరిధిలోని ఆమపెంట గ్రామానికి చెందిన కొమరం గంగ అనే గ్రామస్తుడిని ఇన్‌ఫార్మర్ నెపంతో శుక్రవారం చెట్టుకు ఉరేసి మావోయిస్టులు హత్య చేశారు. ఈ ఘటనను సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్‌చౌహాన్ ధృవీకరించారు.

**-సీఆర్‌పీఎఫ్ జవాన్ ఆత్మహత్య**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బైరంగడ్ పోలీసుస్టేషన్ పరిధిలోని సెర్ప్ 199 బెటాలియన్‌కు చెందిన సీఆర్‌పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ పవన్‌కుమార్ తన సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఎమ్మెల్సీ కోదండరామ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన టీజేఎస్ నాయకులు

అశ్వాపురం,అక్టోబర్25,(ప్రభాతవార్త).



తెలంగాణ ఉద్యమ కెరటం, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ డాక్టర్ కోదండరామ్ భద్రాచలం వచ్చిన సందర్భంగా ఆయనను మండల టీజేఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో ప్రారంభమైన సీతారామప్రాజెక్టు ద్వారా తుమ్మలచెరువుకు సాగునీరు ఇచ్చేందుకు, నాన్ ఏజెన్సీ ప్రాంతమైన నెల్లిపాక రెవెన్యూ పరిధిలో 60యేండ్లకు పైబడి సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు రాక, ధాన్యం విక్రయించే సమయంలో ఇబ్బందులు పడుతున్నారని, ధరణిలో దగాపడ్డ రైతులకు భూమాత పోర్టల్ ద్వారా న్యాయం జరిగేలా కృషి చేయాలని వివరించారు. ఎమ్మెల్సీని కలిసినవారిలో టీజేఎస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు మర్రి మధుసూదన్‌రెడ్డి, సాయి, మేడిపల్లి రాజయ్య తదితరులున్నారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ

అశ్వాపురం,అక్టోబర్25,(ప్రభాతవార్త). పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఎస్‌డిపిఒ కార్యాలయం నుండి టిడిపి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో ఎస్‌డిపిఒ రవీందర్‌రెడ్డితో పాటు మణుగూరు సీఐ, అశ్వాపురం సీఐ జి అశోక్‌రెడ్డి, ఎస్సై తిరుపతిరావు సిబ్బంది పాల్గొన్నారు.



# జంపాల వర్ధంతి సభను జయప్రదం చేయండి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

విప్లవ విద్యార్థి ఉద్యమ నిర్మాత జంపాల ప్రసాద్, ప్రజా నాయకుడు విప్లవ పాఠాలు బోధించే ఉపాధ్యాయుడు నీలం రామచంద్రయ్యల 49వ వర్ధంతి సభను ఇల్లెందులో నవంబర్ 5వ తేదీన నిర్వహించనున్నట్లు ఈ భారీ సభను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ పిలుపునిచ్చారు. శుక్రవారం చంద్ర కృష్ణమూర్తి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార జార్జిరెడ్డి రక్తంతో తడిసిన బిగి పిడికిలి జెండాను అందుకుని ప్రశ్నల కొడవళ్లతో ముందుకు వస్తూ తెలుగు నేలపై విద్యార్థ ఉద్యమాలతో ప్రకంపనలు సృష్టించిన జంపాల



ప్రసాదును అంతమొందించిన విద్యార్థి ఉద్యమాన్ని నియంత్రించాలని ఆనాటి ఇందిరా రాజ్యం కుట్రలు పన్ని విద్యార్థుల ప్రయాతి ప్రయిఇమైన నాయకుడిని విజయవాడలో అరెస్టు చేసి ఇల్లెందు చీకటిగండ్ల అడవిలో చిత్రహింసలకు గురిచేసి 1975 నవంబర్ 5వ తేదీన పోలీసులు కాల్చి చంపారు జార్జిరెడ్డి రక్తం అరకముందే విద్యార్థులకు జంపాల దూరం కావడం విద్యార్థులో వర్గ కసి రగిలి నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల హక్కులకోసం, శాస్త్రీయ విద్యకై విద్యార్థిలోకం ఉద్యమిస్తూనే ఉందన్నారు. పీడీఎస్‌యూ అనేక మంది విద్యార్థులను సమీకరించి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య వ్యతిరేక విదానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ వస్తుందన్నారు. పీడీఎస్‌యూ స్థాపించిన సంవత్సరంలోనే జంపాల మృతిచెందడం పీడీఎస్‌యూ స్థాపించి 50ఏళ్ల నిండిన సంవత్సరంలోనే జంపాల వర్ధంతి రావడంతో జంపాల వర్ధంతి సభను ఇల్లెందులో భారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు పూర్వ ప్రస్తుత విద్యార్థిలోకం కదలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ ప్రశాంత్, పార్థసారథి, గంగాధర్, గణేష్, హేమంత్; శ్రావణ్ పాల్గొన్నారు.

## శరవేగంగా భాజపా సభ్యత్వ నమోదు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఇల్లెందు నియోజకవర్గ, మండలవ్యాప్తంగా శరవేగంగా కొనసాగుతుందని నియోజకవర్గ ఇంఛార్జీ బాలగాని గోపికృష్ణ అన్నారు. శుక్రవారం గత రెండు రోజులుగా నర్సంపేట నియోజవర్గ భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పుల్లారావు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొంటూ పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపుతూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. పేదలకు ఉచితంగా 6కేజీట బియ్యం, కిసాన్ సమ్మాణ్ నిధి, ఆయుష్మాన్ భారత్ ద్వారా పదిలక్షల ఉచిత వైద్యం తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచిసైతం పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని సభ్యత్వ నమోదుకు ప్రజలు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిక్కా వెకంటేశ్వర్‌ఙావు, రజత్ , శివం, పవన్, సంతూ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## యస్‌బిఐటిలో ముగిసిన ఐదు రోజుల కమ్యూనికేషన్ సాఫ్ట్ స్కిల్స్‌శిక్షణలు



ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

ఉద్యోగ సాధనలో విద్యతో పాటు కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ ప్రాముఖ్యమని యస్‌బిఐటి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్‌పై పటు సాధించాలని తద్వారా అత్యధిక ప్లేస్‌మెంట్స్ పొందగలరని వారు తెలిపారు. గత ఐదు రోజులుగా విద్యార్థులకు ఎఫెక్టీవ్ కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి తెలిపారు. గ్రూప్ డిస్కషన్స్ రీడింగ్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్ సెల్ఫ్ ఇంట్రోడక్షన్ ఇంటర్వ్యూస్కిల్స్‌పై అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. బహుళజాతి కంపెనీలలో క్లైంట్స్‌తో సంభాషించుటలో భావవ్యక్తీకరణ కీలకమని వారు తెలిపారు. వివిధ బహుళజాతి కంపెనీ ఉద్యోగులకు శిక్షణను ఇచ్చిన అనుభవం కలిగిన ట్రైనర్ ఆతోషిరాయ్ ద్వారా తమ విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ కల్పించాలమని, తద్వారా తమ విద్యార్థులలోని ఇన్ఫిరియారటీని తగ్గించగలిగామని కళాశాల ప్రిన్సిపల్ డా.రాజ్‌కుమార్ తెలిపారు. గ్రూప్‌గా ఉన్నప్పుడు అందరిలో తమ భావాని వ్యక్తీకరించడం, స్టేజ్ ఫియర్‌ని ఎదుర్కోవడం వంటి కీలక అంశాలపై విద్యార్థులచే ప్రెజెంటేషన్ ఇప్పించామని వారు తెలిపారు. అనంతరం ట్రైనర్ ఆతోషిరాయ్‌ను వారు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివప్రసాద్, డా.యన్.శ్రీనివాసరావు, డా.కె.అమిత్ బింధాజ్, డా.జె.రవీంద్రబాబు, టిపిఓ యన్.సవిత, కోఆర్డినేటర్ జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక చెత్తవాహనాలను అడ్డుకున్న ప్రజలు

**-ఏపీఆర్ వద్ద డంపింగ్‌యార్డులో చెత్తవేయవద్దని అడ్డగింత**

**-చెత్తను తగలబెడుతుండటంతో పొగతో సతమతం అవుతున్నట్లు ఆవేదన**



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు నిర్వాసిత కాలనీ ఏపీఆర్ స్కూల్ వద్ద నిరంతరం పురపాలక చెత్తవాహనాలు చెత్తను సేకరించి అక్కడ డంప్ చేస్తున్నాయి. దీంతో అక్కడ చెత్తమొత్తం పేరుకుపోవడం వల్ల తీవ్ర దుర్వాసన



వెదజల్లుతుందని ఇక్కడ చెత్తను డంప్ చేయవద్దని పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని స్థానికులు వాపోతున్నారు. అంతే కాకుండా చెత్తను తగలబెడుతుండటం వల్ల తీవ్రంగా పొగ వ్యాప్తి చెంది అలు కాలుష్యంతో పాటుగా ఆ పొగతో తీవ్ర వాసనను పీల్చుకోలేకపోతున్నామని తీవ్ర అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. శుక్రవారం చెత్తను డంప్ చేసేందుకు వచ్చిన చెత్తవాహనాలను స్థానికులు అడ్డుకున్నారు. ఇక్కడ చెత్తవేస్తే ఊరుకోమంటూ వాహనాలను అడ్డగించారు. దీంతో స్థానికులకు చెత్తవాహనదారులకు కొంత సేపు వాగ్వాదం చోటుచేసుకుంది. రేపటి నుంచి ఇక్కడ చెత్తను డంప్ చేయమని చెత్తవాహనదారులు హామీ ఇవ్వడంతో స్థానికులు వాహనాలను వదిలేశారు. ఏది ఏమైనా తమ ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంతంలో చెత్తను డంప్ చేయవద్దని స్థానికులు అధికారులకు విన్నవించుకుంటున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### టేకులపల్లిలో బీఎస్ఎన్ఎల్ సేవలు పరిశీలన

టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 25:

టేకులపల్లి మండలంలో బీఎస్ఎన్ఎల్ సేవల పనితీరును ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల మొబైల్ టవర్ ఇంచార్జీ ఆఫీసర్ ఎస్ తారాచంద్ శుక్రవారం పరిశీలించారు. టేకులపల్లి గ్రామపంచాయతీలో బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సర్వీసెస్, బీఎస్ఎస్ఎల్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...టేకులపల్లి మండలంలో బీఎస్ఎన్ఎల్ మెరుగు పరచడానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం టేకులపల్లి గ్రామ పంచాయతీలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎంపీడీవో రవీంద్రరావు, పంచాయతీ కార్యదర్శి దీప్తి, మాజీ సర్పంచ్ బోడ సరిత, బీఎస్ఎన్ఎల్ ఆఫీసర్లు బానోత్ సక్రునాయక్, సుదీర్, బాలాజీ, అశోక్, ఉదయ్, శివరాంజీ పాల్గొన్నారు.

### బొమ్మనపల్లి స్కూల్‌లో బెల్టులు, బ్యాడ్జీలు వితరణ



టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 25:

టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి పాఠశాలలో శుక్రవారం బెల్టులు, బ్యాడ్జీలను వాసవి క్లబ్ ఆధ్వర్యలంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి స్కూల్ హెచ్ఎం మంగీలాల్, అమ్మ ఆధర్శ పాఠశాల కమీటి చైర్మన్ పోగాకు లక్ష్మీ, , వాసవి క్లబ్ కొత్తగూడెం అధ్యక్షుడు గుబ్బ శ్యామ్ గోపాల్,ప్రధాన కార్యదర్శి వల్లాల మణిదీప్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చెక్క ఫణీంద్ర, కుమార్, వాసవి క్లబ్ సీనియర్ బాద్యులు ముక్క కనకేశ్వరరావు, చారుగుండ్ల, శ్రీమన్నారయణ, పాల్గొన్నారు.

### మోడల్ మార్కెట్‌ను త్వరలోనే ప్రారంభిస్తాం: ఛైర్మెన్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందులో గత కొన్ని సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న మోడల్ మార్కెట్ పనులను త్వరలోనే పూర్తి చేసి ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టనున్నట్లు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం ఇల్లెందు మోడల్ మార్కెట్ నిర్మాణ పనులు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాల్లో మార్కెట్ నిర్మాణ పనులను పూర్తి చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో ప్రారంభం చేయించనన్నట్లు పేర్కొన్నారు. అందులో బాగంగా పనులను వేగిరం చేస్తున్నట్లు ఎటువంటి పెండింగ్ పనులు ఉండకుండా పదిహేను రోజుల్లో పనులు పూర్తయ్యే విధంగా గుత్తేదారుతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. పనుల పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించారు. పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయానలి గుత్తేదారు శెట్టి వెంకన్నకు సూచించారు. ప్రారంభోత్సవం అనంతరం వెంటనే అర్హులందరికీ గదులను కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఊరుకోం



*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25 :*

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని, నీచమైన రాజకీయాలు చేస్తూ ప్రభుత్వంపై అవగాహన లేకుండా మాట్లాడితే ఊరుకోమని మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల అరుంధతీనగర్‌లో స్కూలు విద్యార్థులు వాంతులు చేసుకున్న విషయాన్ని అడ్డుపెట్టుకొని కొందరు బీఆర్ఎస్‌పార్టీ నాయకులు నీచరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి మెప్పు పొందేందుకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ప్రయత్నం చేస్తున్నారు తప్ప వేరే ఏమీ లేదన్నారు. ప్రజాపాలనలో ప్రజలు సంతోషంగా ఉంటే జీర్ణించుకోలేని బీఆర్ఎస్‌పార్టీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డిపై విషయం చిమ్ముతున్నారని అన్నారు. పిల్లలు అస్వస్థతకు గురైతే కనీసం పరామర్శించని నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు బి.శివసైదులు, కూచిపూడి బాబు, మదాడి రాజేష్, రహీంపాష, చింతల కృష్ణ, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## అమరుల పోరాటస్ఫూర్తితో ప్రజాపోరాటాలు:కూనంనేని



*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25 :*

అమరుల పోరాటస్ఫూర్తితో ప్రజాపోరాటాలు నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి సోదరుడు బొల్లోజు రామాచారి సంతాపసభలో పాల్గొని మాట్లాడారు. పోరాటాల పురిటిగడ్డ ఉమ్మడి నల్గొండ జిల్లా తుంగతుర్తి మండలం నుంచి తెలంగాణ సాయుధపోరాట స్ఫూర్తితో అనేక పోరాటాలు నిర్వహించారని, 1960లో మణుగూరు వచ్చి ఈ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బొల్లోజు అయోధ్యాచారికి అండగా తన సోదరుడు రామాచారి చేదోడు వాదోడుగా ఉన్నారని వారి పోరాటస్ఫూర్తితో ముందుకుసాగాలని ఆయన పిలుపునిచ్చారు. తొలుత సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం



ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఆయాపార్టీల నాయకులు బొల్లోజు రామాచారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్‌పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, టీడీపీ జిల్లా నాయకులు వట్టం నారాయణదొర, వాసిరెడ్డి చలపతిరావు, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు పీర్నాకి నవీన్, పోలెబోయిన శ్రీవాణి, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, వట్టం రాంబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మున్నా లక్ష్మీకుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, దుర్గ్యాల సుధాకర్, యడారి రమేష్, బి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజు మలేషియా పర్యటనలో తుమ్మల



*దమ్మపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*

వరుసగా 3వ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మలేషియా పర్యటన జరిగింది. పర్యటనలో భాగంగా 3వ రోజు మలేషియా దేశ వ్యవసాయ మంత్రి మహ్మద్ బిన్ సాబుతో వారి కార్యాలయంలో తుమ్మల సమావేశమయ్యారు. ఈ క్రమంలో తెలంగాణలో అగ్రి ప్రాససింగ్ యూనిట్స్ నెలకొల్పడానికి మరియు పెట్టుబడులకు ముందుకు రావల్సిందిగా వారిని తుమ్మల కోరారు. ఫెల్డా చైర్మన్ అహ్మద్ షాబేరి చీక్ మరియు ప్రతినిధులతో సమావేశమై ఆయిల్‌ఫామ్ రంగంలో వారు సాధించిన ప్రగతిని తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతులకు ప్రయోజన కరంగా ఉండే పద్దతులపై తుమ్మల చర్చించారు. అదే విధంగా



మలేషియాలో భారత హై కమీషనర్ బిఎన్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి ఆతిథ్యం స్వీకరించి వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. యాంత్రీకరణకు సంబంధించి తెనాసియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించి వివిధ రకాల యంత్రాలు, పనిముట్లు వాటి పని విధానంను తుమ్మల తన బృందంతో పరిశీలించారు.

## తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎఐకెఎస్ ధర్నా

*దమ్మపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*




కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చినహామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెంగాణ రైతు సంఘం (ఎఐకెఎస్) ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు దొడ్డ లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు రైతు భరోసా రూ.7500 రైతుల ఖాతాల్లో జమ చేయాలని, షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో డిటి వాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు ఎంద్రాతి అప్పారావు, మోరంపూడి సూర్యనారాయణ, కేశవరావు, శ్రీనివాసరావు, రమేష్, శోభన్‌బాబు, పుల్లారావు, నాగేశ్వరావు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

*సత్తుపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:*

సత్తుపలిత్ల మండల పరిధిలోని కిష్టారం ఓసీ ప్రభావిత మరియు పరిసర గ్రామాలయందు మౌలిక సౌకర్యాల కల్పన లో చెరుకుపల్లి ప్రాథమిక స్కూల్ నందు ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి సింగరేణి వైద్యురాలు శిరీష హాజరై వైద్య శిబిరానికి వచ్చినటువంటి వారికి వివధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో చెరకుపల్లి పంచాయతీ సెక్రటరీ రాజ్‌కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్, జూనియర్ నాయులు కిషోర్, బాలాజీ, చెరుకుపల్లి గ్రామస్తులు జగదీష్‌లతో పాటు వైద్య సిబ్బంది హాజరు కాగా, దాదాపు ఈ శిబిరానికి 35 మంది ప్రజలు హాజరై పరీక్షలు చేయించుకున్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## జనసేన ఎమ్మెల్యేకు సన్మానం



*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,25,ప్రభాతవార్త ;*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పోలవారం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మండల కేంద్రంలో వివాహావేడుకకు శుక్రవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా దమ్మపేట జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఎస్.కె.రెహమాన్ జనసేన కార్యకర్తలు వివాహ వేడుకకు హాజరైన చిర్రి బాలరాజును మర్యదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.అనంతరం మండలంలో జనసేన పార్టీ సభ్యత్వలను సకాలంలో పూర్తి చేసినందుకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె.రెహమాన్‌ను అభినందించారు.అలాగే జనపేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ అశయలకు అనుగుణంగా పనిచేయ్యలని కార్యకర్తలకు సూచించారు.ఈ కర్యక్రమంలో నాని,నాగు,షణ్ముఖ్ పాల్గోన్నారు.

## గవర్నర్‌తో ముఖాముఖిలో ప్రభాకరాచార్యులు

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రముఖ వ్యక్తులచే రాష్ట్ర గవర్నర్ జిష్టు దేవ్ వర్మ ముఖాముఖి కార్యక్రమంలో అశ్వారావుపేటకు చెందిన ప్రముఖ కవి, సాహితీవేత్త, డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు శుక్రవారం





పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకరాచార్యులు తాను రచించిన పుస్తకాలను గవర్నర్ జిష్టు దేవ్ వర్మకు బహుకరించారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన గవర్నర్‌తో జరిగిన ముఖాముఖిలో ప్రముఖ వ్యక్తులతో కలిసి ప్రభాకరాచార్యులు పాల్గొన్నందుకు గాను అశ్వారావుపేట పట్టణ ప్రముఖులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఆత్మీయ సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25 :*

ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు శుక్రవారం




జీఎం(సర్వే) జైనులబద్దీన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ నెలలో పదవీవిరమణ పొందుతున్న జీఎం(సర్వే) జైనులబద్దీన్ మణుగూరు ఏరియాకు విచ్చేసిన సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో ఏరియా అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, ఏరియా సర్వే ఆఫీసర్ శైలేంద్రకుమార్, సర్వే ఆఫీసర్ చిట్టా శ్రీనివాస్, సెక్యూరిటీ అధికారి కె..శ్రీనివాస్, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజ్, అబ్దుల్ నబీ, హుస్సేన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా నడుచుకోవాలి...



**కారేపల్లి,అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకుంటే ఉత్తమ ఫలితాలు వస్తాయని తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా నడుచుకోవాలని కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, పర్సా ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు శుక్రవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల కారేపల్లి నందు ప్రిన్సిపాల్ ఎన్ విజయకుమారి అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన కారేపల్లి రూరల్ సిఐ తిరుపతిరెడ్డి, పర్సా ఫౌండేషన్ చైర్మన్ డా॥ పట్టాభి రామారావులు మాట్లాడుతూ.... ఇంటర్ విద్యార్థులు కళాశాలకు ప్రతిరోజు హాజరై ఉత్తమ ఫలితాలు సాధనకై కృషి చేయాలన్నారు. కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు అధ్యాపక సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసించారు. తల్లిదండ్రుల మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటూ సమాజంలో ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, హాస్టల్ వార్డెన్‌లో వీరన్న, స్వర్ణలత, కళాశాల లైబ్రరీయన్, కొండపల్లి శేషుప్రసాద్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం పర్యటన



**కామేపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**
ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారులు 5రోజులు పాటు కామేపల్లి మండలంలో నిర్వహించిన క్షేత్రస్థాయి పర్యటన శుక్రవారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. కేంద్ర ప్రభుత్వంలోని సెంట్రల్ సివిల్ సర్వీసెస్‌లో వివిధ కేటగిరిలలో ఎంపికైన అధికారులు క్షేత్రస్థాయి అధ్యయనానికి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ పలు



అంశాలలో శిక్షణ అందించి ఇక్కడకు పంపించింది. దీంతో అధికారులు మనీష్ మీనా ఐఏఎస్, సులేఖ జగర్వార్ ఐపీఎస్, నీలేష్, శ్రీకాంత్ గైక్వాడ్, అరు సెల్వన్, మది వదినిలు పల్లెల్లో ప్రజల జీవన విధానం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలను ఇక్కడ మకాం వేసి క్షేత్రస్థాయిలో పర్యటించి అడిగి తెలుసుకున్నారు. జాస్తిపల్లిలో ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద నిర్వహిస్తున్న నీటి నిల్వ కందకాల పనులను పరిశీలించారు. పండితాపురం శ్రీకృష్ణప్రసాద్ పశువుల సంతను, కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని సందర్శించి నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పర్యటన చివరి రోజు కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పోలీస్ స్టేషన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, లాల్యతండాలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల నిర్వహణ, రోగులకు అందిస్తున్న సేవలు తదితర అంశాలను డాక్టర్ నెల్లూరి చందన, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మండల ప్రజా పరిషత్‌ను సందర్శించి ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుతెన్నులను ఎంపీడీవో జీ.రవీందర్, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, ఏపీవో అద్దంకి శ్రీరాణిలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవలు, కేసుల పరిష్కార చర్యలను ఎస్సై బి.సాయికుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. లాల్యతండాలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రం ద్వారా పిల్లలు, తల్లులు, గర్భిణీలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పోషక ఆహార పదార్థాల ఎగ్జిబిషన్ పరిశీలించారు. పోషక పదార్థాలను రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. మండలంలో మిషన్ భగీరథ వాటర్ సరఫరా, నీటి వినియోగం వివరాలను మిషన్ భగీరథ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సతీష్, గ్రిడ్ సిబ్బందిని అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. బృందానికి తొలిరోజు జగన్నాథ్‌తండా గ్రామంలో అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తులు సాంప్రదాయ బద్దంగా అపూర్వ స్వాగతం పలకగా పర్యటన చివరిరోజు మండల కేంద్రమైన కామేపల్లిలో అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తులు, మండల వాసులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ బండి సతీష్, డాక్టర్ నెల్లూరి చందన, ఏపీఎం కట్ల సురేంద్రబాబు, మండల పరిషత్ సూపరింటెండెంట్ టి.నరేందర్, ఏవో బి.తారాదేవి, సీనియర్ అసిస్టెంట్ మైలవరపు సాంబశివరావు, హెచ్ఈవో వెంకటేశ్వర్లు, ఏపీవో అద్దంకి శ్రీరాణి, పంచాయితీ కార్యదర్శులు విజయ, ఉమా, దేవి, మండల పరిషత్, వైద్య సిబ్బంది, పోలీసులు, వర్క్ ఇన్స్పెక్టర్ అంజరాజు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మల్టీ పర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖాధికారుల పొలం బాట



**కారేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
విద్యుత్ శాఖాధికారులు శుక్రవారం కారేపల్లి మండలంలోని చీమలపాడు సెక్షన్‌లోని నానునగర్‌తండా గాదెపాడు గ్రామంలో పొలం బాట నిర్వహించారు. ఈ పొలం బాటలో భాగంగా చీమలపాడు ఏఈ రామకృష్ణ వ్యవసాయ మోటార్స్‌కు కెపాసిటర్లు బిగించడం వలన కలిగే లాభాలు, మోటటారన్లపై పడే ఓల్టేజీ హెచ్చు తగ్గులు, ట్రాన్స్‌ఫార్మర్లపై పడే ఓవర్ లోడ్ గురించి విద్యుత్ భద్రత సూచనలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ చీమలపాడు విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల ట్రైనీ అధికారుల పర్యటన




**కారేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
కారేపల్లి మండల పరిధిలోని 5రోజుల పాటు జరిగిన ట్రైనీ ఐఏఎస్ ఐపీఎస్ అధికారుల పర్యటన శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఉసిరికాయలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు హాజరైయ్యారు. ఈ గ్రామ సభలో అంగన్వాడీ ఉపాధ్యాయులు వారి శాఖ ప్రగతి వివరాలను తెలియజేశారు. సెంటర్‌కు వచ్చే పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అందజేసే పోషకాహార వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. పోషక విలువలు కలిగిన 15రకాల వంటలను వండి వచ్చి వారికి చూపించారు. ఆశాలు, ఏఎన్ఎంలు, హెల్త్ సబ్ సెంటర్ ద్వారా గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు వేస్తున్న టీకాల వివరాలను తెలిపారు. అనంతరం మహిళలందరు కలిసి టీంతో బతుకమ్మలనడు పెర్పి ఆడి పాడారు. తదుపరి మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ నీటి సరఫరా పై డీఈతో ముచ్చటించారు. అడవులపై డిప్యూటీ రేంజ్ అధికారిలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం ట్రైనీ అధికారుల మండల పర్యటన ముగింపు సందర్భంగా సాలువాలతో వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్, ఎంపీవో రవీంద్రప్రసాద్, గ్రామ ప్రత్యేక అధికారి సందీప్, సీడీపీవో దయామణి, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## తాతా రంగారావు మృతి పట్ల మాజీ ఎంపి నామ సంతాపం

**వైరా, అక్టోబర్24,(ప్రభాతవార్త):**
వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు తాతా రంగారావు మృతి పట్ల ఖమ్మం బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. రంగారావు కుటుంబ సభ్యులతో నామ చరవాణి ద్వారా మాట్లాడి రంగారావు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యాన్ని చెప్పారు. రంగారావు మూడు దశాబ్దాలుగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో సేవలందించి తాటిపూడి సర్పంచ్‌గా, ఎంపిటిసి సభ్యుడిగా, వైరా విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా అనేక సేవలందించారన్నారు. ఆయన కృషి ప్రజల పట్ల చిత్తశుద్ధితో పనిచేసిన విధానం నామ ప్రశంసించారు. తాతా రంగారావు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా తాతా రంగారావుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తాతా రంగారావు ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థిసూనత వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## రంగారావు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే లావుడ్యా



**వైరా, అక్టోబర్24,(ప్రభాతవార్త):**
వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ తాతా రంగారావు మరణించడంతో వారి పార్థివదేహానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపిటిసి అల్లిక కాటంరాజు, మార్కెట్ మాజీ చైర్మన్ బిడికె.రత్నం, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు, బాణాల వెంకటేశ్వర్లు, అజ్మీర వీరన్న, వాంకుడోతు నరేష్, భూక్యా రాంకిషోర్ తదితరులు ఉన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

**కామేపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని తెలంగాణ అగ్రికల్చర్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన కామేపల్లి మండలం పాతలింగాల గ్రామానికి చెందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌గా నియమించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి గోపాల్‌రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కుల గణనను చిత్త శుద్ధితో చేపట్టండి



సత్తుపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనాభా లెక్కలలో కులాల వారిగా లెక్కలు తెలిపాలని జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ఆ సంఘం ముఖ్య కారక్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ కులాలకు చెందిన వారు హాజరు కాగా, కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభాను లెక్కించడంతో పాటు కులాల వారిగా లెక్కలను తూతూ మంత్రంగా కాకుండా చిత్త శుద్ధితో జరపాలని ఆయన కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వే పద్దతిలో సర్వే నిర్వహించి ఆ లెక్కలను బహిర్గతం చేయాలని ఆయన అన్నారు.జనాభా ప్రాతిపధికన అన్ని రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలకు న్యాయం చేకూరుతుందని ఆయన అన్నారు. సర్వే జరిపిన లెక్కల ప్రకారమే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల్లి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి టోపి శ్రీనివాస్, మండల కార్యదర్శి శ్రీనివాస్, సత్తుపల్లి టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు హమీద్, రాయల కోటి, వెంకటేశ్వరరావు, సాంస్కృతి విభాగం నాయకులు మారెగాని రాంబాబు, చారి లతో పాటు వివిధ కులాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఆర్వో ప్లాంట్

సత్తుపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం సంస్థ ముందుకు వచ్చి సత్తుపల్లిలోని వెంగళరావు నగర్, ఎన్టీఆర్ నగర్లో సుద్ద జల ప్లాంట్ను ఏర్పాటు చేయడం జరిగింది. వెంగళరావునగర్, ఎన్టీఆర్ నగర్ ప్రజల అభ్యర్ధన మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ సహకారంతో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు సూచనల మేరకు జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్ పై రెండు ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆర్వో ప్లాంట్స్ను రూ. 1 లక్షా 30 వేలు వెచ్చించి మరమ్మతులు చేయించి ప్రజలకు ఈ ఆర్వో ప్లాంట్లు వినియోగంలోకి తీసుకురావడం జరిగింది. శుక్రవారం జలగం నగర్, ఎన్టీఆర్నగర్లో మరమ్మతులు చేయించినటువంటి ఆర్వో ప్లాంట్లను సందర్శించి సింగరేణి యాజమాన్యం అందించినటువంటి సుద్ద జల ప్లాంట్లను కాపాడుకోవాలని స్థానిక ప్రజలను పీవో ప్రహ్లాద్ కోరారు. ఆర్వో ప్లాంట్ను సకాలంలో మరమ్మతులు చేసి ఇచ్చినందుకు పై ప్రాంతాలకు చెందిన ప్రజలు స ంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అధికారి కె. దేవదాస్, వార్డు కౌన్సిలర్ నాగులమీర తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సీడిపివో

సత్తుపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



మహిళా స్త్రీ,,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలో కొనసాగుతున్న కాకర్లపల్లి -1, కాకర్లపల్లి 2, గుడిపాడు -1, సత్తుపల్లి అంగన్వాడీ కేంద్రాలను ప్రాజెక్టు అధికారి ఎన్. కనకదుర్గ శుక్రవారం సందర్శించారు.ఆమె కేంద్రంలోని వివిధ రకాల రిజిష్టర్లను పరిశీలించి బరువు తక్కువుగా ఉన్న పిల్లలను, బరువులు చూసి తక్కువ బరువు ఉన్న పిల్లలకు బలమైన పోషకాహారం అందించాలని, కేంద్రాల్లో ఫ్రీ స్కూల్ కార్యక్రమాల నిర్వహణ, సిలబస్ ప్రకారం చెప్పే విధానాన్ని టీచర్లకు వివరించారు. గుడిపాడు మండల పరిషత్ స్కూల్, జీవన జ్యోతి స్కూల్లో చిన్నారి ముచ్చట్లు అనే కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లలపై జరుగుతున్న దాడులు , అత్యాచారాలు, బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, చేతుల శుభ్రతపై సీడీపీవో కనకదుర్గ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ యూనిట్ నుండి ఔట్ రిచ్ వర్కర్ కె. స్రవంతి , వైద్యాధికారి డా. నవ్యశ్రీ, అంగన్వాడీ టీచర్లు హాజరైన వారిలో ఉన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



తల్లాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త
నవంబర్ 3వ తేదీన నిర్వహించే ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మేడి బసవయ్య మహారాజ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన తల్లాడ అంబేద్కర్ భవన్లో శుక్రవారం నిర్వహించిన ధర్మ సమాజ్ పార్టీ జిల్లా సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రీజినల్ ఇంఛార్జి తలారి రాంబాబు హాజరై మాట్లాడుతూ మెజారిటి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ పీడిత ప్రజానీకం కోసం, వారి ఆత్మ గౌరవం, అధికారం కోసం అగ్రవర్ణ భూస్వామ్య వ్యవస్థపై యుద్ధం చేయడానికి ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్తోనే బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్య స్థాపన సాధ్యమని, ఖమ్మం జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జాగృతి సంఘం జిల్లా కోకన్వీనర్ శివన్ మహారాజ్, మధిర బాధ్యులు వెల్లంకి కాంతారావు, పెనుబల్లి బాధ్యులు కొమ్ముగిరి శ్రీనివాసరావు, తల్లాడ బాధ్యులు పమ్మి నరసింహారావు, ఖమ్మం బాధ్యులు చెరుకుపల్లి రవి తదితరులు మహా సమ్మేళన కరపత్రాలు ఆవిష్కరించారు.

## దాసరి పద్మ సేవలు చిరస్మరణీయం

తల్లాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త
ప్రముఖ సంఘ సేవకురాలు, సినీ నిర్మాత దాసరి పద్మ సేవలు చిరస్మరణీయం అని తల్లాడ మండల విద్యాశాఖాధికారి ఎన్. దామోదర్ ప్రసాద్ కొనియాడారు. మండల పరిధిలోని అన్నారుగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం దాసరి పద్మ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సినీ నిర్మాతగా దాసరి పద్మ తమకు వచ్చిన ఆదాయంతో నిరుపేద యువతులకు సామూహిక వివాహాలు జరిపించి, స్వయం ఉపాధి కల్పించడం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందుకు ఇతోదికంగా ఆర్ధిక సహాయం అందించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్ధులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు గుమ్మా నరేష్, దుగ్గిదేవర అజయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ద్వారా రోడ్లు శుభ్రం



తల్లాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త
తల్లాడ మేజర్ పంచాయితీలో ట్రాక్టర్ ద్వారా రోడ్లను శుభ్రం చేస్తుండగా డిఎల్పిఓ చంద్రశేఖర్, ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, కార్యదర్శి కృష్ణారావు పరిశీలించారు. ట్రాక్టర్ ద్వారా రోడ్లను శుభ్రం చేయడం సునాయాసంగా ఉంటుందని అన్నారు.

## నేడు సిపిఎం తల్లాడ మండల మహాసభ

తల్లాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) తల్లాడ మండల మహాసభ నేడు ఉదయం గం. 10.00లకు మండల పరిధిలోని అన్నారుగూడెం మహాలక్ష్మి కళ్యాణ మండపంలో జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు తెలిపారు.ఈ మహాసభకు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నారని, మహాసభలో మండలంలో ఉన్న సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని ఆయన తెలిపారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## కప్పలబంధం గ్రామ రైతులకు నేనున్నా...



కల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త
కల్లూరు మండల పరిధిలోని కప్పలబంధం గ్రామంలో వరి ధాన్యం కోతకు వచ్చినందు వలన ధాన్యం ఆరబోసుకొనుటకు స్థలం లేక, ఏం చేయాలో తెలియని స్థితిలో కప్పలబంధం రైతులు వెళ్ళి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరిని కలిసి విషయం తెలియజేయగా, వారు ప్రత్యామ్నాయ మార్గంగా ఎన్ఎస్పి కాలువపై గతంలో చిన్న సన్న కారు రైతులు వడ్లు ఆరబోసుకునేవారు, ఈ సంవత్సరం వర్షాల కారణంగా పిచ్చి చెట్లు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి వాటిని ఆరబోసుకునేందుకు అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. వెంటనే స్పందించిన వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ భాగం నీరజా చౌదరి పిచ్చి మొక్కల తొలగింపుకు నా సొంత నిధులతో, ప్రొక్లైన్ సహాయంతో కప్పలబంధం లాకుల నుండి రాళ్ళబంజర బ్రిడ్జి వరకు తొలగించమని, గ్రామస్థులకు తెలియజేసి, అట్టి పనిని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, యువ నాయకులు ఆలకుంట నరసింహారావు, కప్పలబంధం గ్రామ నాయకులు బీరెల్లి మాధవ్, కర్నాటి పిచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, జిల్లెళ్ళ కృష్ణారెడ్డి,వెంకట రెడ్డి, గుర్రాల నర్సిరెడ్డి, జాస్తి వెంకటరెడ్డి,శీలం నాగిరెడ్డి, వడ్లనపు సత్యం, గ్రామ సెక్రటరీ, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్లో చోరీకి యత్నం



కల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త
కల్లూరు ప్రధాన రహదారి వెంట ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఖాన్ఖాన్పేట శాఖలో శుక్రవారం చోరీ యత్నం జరిగినట్లు మేనేజర్ రవికుమార్ తెలిపారు. ప్రతి రోజు లాగే శుక్రవారం ఉదయం గం. 10.00లకు బ్యాంకులో విధుల్లో పాల్గొనేందుకు రాగా బ్యాంక్ తాళాలు పగలగొట్టి ఉన్నాయని అనుమానం వచ్చి పోలీస్లకు సమాచారం అందించామని, తమ ఉన్నతాధికారులకు కూడా తెలియపరిచామని మేనేజర్ రవికుమార్ వివరించారు. ఈ విషయమై సంఘటనా స్థలాన్ని శుక్రవారం మధ్యాహ్నం సీఐ ముత్తులింగం, ఎస్సై షాకీర్లు పరిశీలించారు. సీసీ ఫుటేజ్ల ఆధారాలను పోలీస్లకు తెలియపరిచామని వివరించారు.

## అంతర్రాష్ట్ర ధాన్యం తనిఖీ కేంద్రాలు ఏర్పాటు

కల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త
కల్లూరు మండల పరిధిలోని తాళ్ళూరు, చిన్న కోరుకొండి శివారు దారుకా బంజర్ వద్ద అంతర్రాష్ట్ర ధాన్యం తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్దార్ పులి సాంబశివుడు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సన్నరకం వరి ధాన్యంకు రూ. 500లు బోనస్, అధిక ధర కల్పించడం వలన ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా ఈ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, అంతర్రాష్ట్ర తనిఖీ కేంద్రంలో వ్యవసాయ శాఖ, ఐకెపి, పిఏసిఎస్, పోలీస్, రెవెన్యూ,తదితర శాఖల అధికారులు నిరంతరం పహరాతో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై షాకీర్, వ్యవసాయశాఖ అధికారిణి రూపలతో పాటు సీఈఓ, ఏఈఓలు పాల్గొన్నారు.

## నేడు ముత్యాలగూడెంలో సీపీఎం మండల మహాసభ



**కూసుమంచి, అక్టోబర్25 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని ముత్యాలగూడెం గ్రామంలో నేడు (శనివారం) సీపీఎం మండల 10 మహాసభ నిర్వహించనున్నట్లు పార్టీ మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం కూసుమంచిలోని యడవల్లి పద్మారెడ్డి భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు హాజరవుతున్నట్లు తెలిపారు. మండలవ్యాప్తంగా 28 గ్రామశాఖ మహాసభలు ఘనంగా జరుపుకున్నామని ఈ సందర్భంగా తెలిపారు. మండల మహాసభకు గ్రామశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు అన్నీ పూర్తయ్యాయని తెలిపారు. ఈ మహాసభకు 230 ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. పోతినేనితో పాటు అతిథులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్రకమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, పాలేరు డివిజన్ ఇన్‌చార్జ్ బండి రమేష్, మండల ఇన్‌చార్జ్ బుగ్గవీటి సరళ హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, తోటకూరి రాజు పాల్గొన్నారు.

## వరిపొలాలు పరిశీలించిన అధికారులు





**కూసుమంచి, అక్టోబర్25 (ప్రభాతవార్త) :** వరి రైతులు అప్రమత్తంగా ఉండాలని కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కే రవికుమార్ అన్నారు. కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు బీ సరిత, ఏవో వాణి, ఏఈవో మానస ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎర్రగడ్డతండా గ్రామంలో శుక్రవారం వరిపొలాల క్షేత్రపరిశీలన చేపట్టారు. బ్యాక్టీరియా ఎండాకు తెగులుకు నివారణ మందులు ఏమీ లేవన్నారు. లక్షణాలు గమనించిన వెంటనే నత్రజని ఎరువు వేయడం నిలిపివేయాలని ఆయన రైతులకు సూచించారు. తెగులు తొలిదశలో గమనించినట్లయితే నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2గ్రా.లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని, పంట పూతదశలో ఉంటే కాపర్ శిలీంద్రనాశినులను పిచికారీ చేయరాదని తెలిపారు. కొన్నిపొలాలలో మానిపండు తెగులు కూడా ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందని, నివారణకు ప్రొపికొనజోల్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

## 27న సాయిబాబా సంస్మరణసభ

**కూసుమంచి, అక్టోబర్25 (ప్రభాతవార్త) :** కూసుమంచి మండలకేంద్రంలో నిర్వహించనున్న ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా సంస్మరణ సభ విజయవంతం చేయాలని దళిత, బహుజన నాయకుడు కొమ్ము ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా కూసుమంచి మండలంకేంద్రంలోని యస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 27న ఆదివారం సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు సాయిబాబా అభిమానులు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పోలీస్ సైకిల్ ర్యాలీ

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25 :** మణుగూరు సబ్‌డివిజన్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరులో సైకిల్‌ర్యాలీ నిర్వహించారు. పీవీకాలనీ క్రాస్‌రోడ్డు నుంచి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, అంబేద్కర్ సెంటర్ మీదుగా సురక్షా బస్టాండ్ వరకు అక్కడి నుంచి తిరిగి మణుగూరు పోలీస్ స్టేషన్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరు పోలీస్ అమరవీరుల త్యాగాలను మర్చిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సతీష్‌కుమార్, ఏడూళ్లబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, ఎస్సైలు మేడ ప్రసాద్, రాజ్‌కుమార్, తిరుపతి, పాల్గొన్నారు.

## టీకాల నమోదు తప్పనిసరి



**మధిరరూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ప్రతి బిడ్డకు టీకాకు సంపూర్ణ టీకాలు, వయస్సును బట్టి డోస్‌ల ప్రకారం అందించాలని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ చందూనాయక్ ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సార్వత్రిక వ్యాధినిరోధక టీకాల నిల్వ కేంద్రాన్ని దానికి తగిన టెంపరేచర్‌ను పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ ఆధ్వర్యంలో టీకాల కార్యక్రమం నిర్వహించే పారా మెడికల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకా నిల్వల మేనేజర్ చింతల వెంకటరమణ, సీహెచ్‌వో వడ్లమూడి వెంకటేశ్వరరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం

**మధిరరూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని, కమ్యూనిస్టులు మాత్రమే ప్రజల పక్షం వహిస్తారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో సీపీఎం పార్టీ మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అధికారం వచ్చాక ఒకరకంగా, అధికారం లేకపోతే మరోరకంగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నాయని విమర్శించారు. ఈ మహాసభ సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. కళాకారులు కోలాట బృందం ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మందా సైదులును తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, చింతలచెర్వు కోటేశ్వరరావు, శీలం నర్సింహారావు, నాయకులు పాపినేని రామనర్సయ్య, మద్దాల ప్రభాకర్, మద్దాల ప్రభాకర్ పాల్గొన్నారు.

## నష్టపరిహారం పొందిన రైతుల వివరాలు అందజేయాలి



**బోనకల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** నష్టపరిహారం పొందిన రైతుల సమగ్ర పంట నష్టసర్వేలో నమోదు చేసిన రైతుల వివరాలు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లి సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం మండల సమితి ఆధ్వర్యంలో గుడిద కృష్ణ ఆధ్వర్యంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పారుపల్లి మాట్లాడుతూ మండలంలో అకాల వర్షాలకు ప్రతి గ్రామంలో దెబ్బతిన్న వరి, పత్తి పంటలను సిపిఐ బృందం పరిశీలించిందన్నారు. పారదర్శకంగా వ్యవసాయ అధికారులు సమగ్ర పంట నష్టసర్వే చేపట్టి అర్హులైన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని నాడు డిమాండ్ చేసినట్టు తెలిపారు. వ్యవసాయ అధికారులు కాసులకు కక్కుర్తిపడి తప్పుడు సర్వేలు చేపట్టి అర్హులైన రైతులను నష్టపరిచారన్నారు. ఉప ముఖ్యమంత్రి ఇలాఖాలోనే ఈ రకంగా ఉంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. పంట వేయకపోయినా పరిహారం అందిన రైతులు నుంచి నష్టపరిహారం నగదు వెనక్కి తీసుకోవాలన్నారు. మెరక భూములు కొట్టుకు పోయాయని, భూమి లేని వారికి పరిహారం అందించిన మండల వ్యవసాయాధికారులు తీరు బాధాకరమన్నారు. అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంటలను తప్పుడు పంటనష్ట సర్వే చేపట్టి అర్హులైన రైతులను నష్టపరిచిన ఏఈఓలను విధుల నుంచి తొలగించాలని అనర్హుల ఖాతాల్లోకి పరిహారం సొమ్మును అందించిన ఏఈను సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం మండల నాయకులు కొంగర కృష్ణయ్య, గాలి కోటయ్య, కొంగర శ్రీకాంత్, గాలి వెంకన్న, వంగాల నర్సింహారావు తదితరులు ఉన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## పిల్లలలో శక్తి, మేదస్సు పెంపుదల కోసం అయోడిన్ ఉప్పు అవసరం

-పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడి



**నేలకొండపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** పిల్లలలో శక్తి, మేదను స్పెంపుదల కోసం తీసుకునే ఆహారంలో అయోడిన్ ఉప్పు ఎంతో అవసరమని నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక



ఆరోగ్య కేం ద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. గురు,శుక్రవారం లలో నేలకొండపల్లి ఎస్సీ, బిసి బాలికల హాస్టల్స్, స్థానిక టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల జూనియర్ కళాశాల నందు స్థానిక పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య శిబిరంలను నిర్వహించారు. విద్యార్థినులకు చిన్న,చిన్న రుగ్మతలు ఉన్న వాటిని పరీక్ష ంచి వైద్యులు మందులు పంపిణీ చేసారు. అలాగే, అయోడిన్ ఉప్పు వాడకం వలన పిల్లలలో పెరుగుదల, సంగ్రహణశక్తి, జ్ఞాపకశక్తి పెరుగుతుందని డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ చెప్పారు. అయోడైజ్డ్ ఉప్పును తప్పక వాడాలని ఆయన చెప్పారు. విద్యార్థులు అందరూ సమతుల ఆహారం తీసుకుని ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల శరీరధారుడ్యం పెరుగుదల, మానసిక ఉల్లాసం, జ్ఞాపకశక్తి కల్గి ఉంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మున్నీ సాబేగం, సౌజన్య, గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ ఎం.పద్మావతి, స్టాఫ్ నర్సు దివ్య, పిహెచ్‌సి హెచ్ఈవో వీరన్న, హెల్త్ అసిస్టెంట్ వై.రాణి, ఆశ కార్యకర్త కళావతి పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్‌ను మర్యాద పూర్వకంగా కల్సిన బిజేపి నేత రవికుమార్



**నేలకొండపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను శుక్రవారం ఖమ్మం లోని ఎన్ఎస్‌పి అతిధిగృహం నందు బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ మర్యాద పూర్వకంగా కల్సి శాలువా కప్పి పూలబోకేను అందచేసారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణతో పాటు పలువురు బిజేపి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలు నిరుపేద గిరిజనులకు అందేలా చూడాలి




**- జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరు బాగుంది**

**- ప్రశంసించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**- జిల్లాలో రాష్ట్ర గవర్నర్ పర్యటన**

**- పాల్గొన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు**


**కొత్తగూడెం, అక్టోబర్ 25 – ప్రభాతవార్త:**

అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతీ ఒక్కరికీ ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న నిరుపేద గిరిజనులకు అందేందుకు, తద్వారా మెరుగైన జీవితాలను అందించేందుకు సమాజంలో ఉన్న ప్రతీ ఒక్కరూ అభివృద్ధిలో అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఆయన భద్రాద్రి కొత్తగూడెం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళ్ళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్‌కు ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్రావ్, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, ఎస్పీ రోహిత్‌రాజు, అధికారులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు తెలియజేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ... జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో, ఆదివాసీ గిరిజన గ్రామాల్లోని గిరిజన కుటుంబాలకు రక్తహీనత నివారించేందుకు ఉపయోగప డుతుందని అన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా జిల్లాలో ఉన్న 481 పంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమం అని అన్నారు. జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు అలాగే ఆదివాసీ గిరిజన మహిళలు తయారు చేసిన గిరిజన వంటకాలు బాగున్నాయని అన్నారు. భవిష్యత్ అభివృద్ధి, మహిళా సాధికారతపై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు, గిరిజన మహజళలు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శన, వంటకాలలో గుర్తించానని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యం, విద్యారంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 90.6 శాతం గిరిజన సంక్షేమశాఖ గిరిజన విద్యార్థులు పదో తరతిలో 92 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని అన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని అన్నారు. జిల్లాలో నదులు, అటవీ సంపద, బీపీఎల్, కేటీపీఎస్, జెన్కో, భారజల నీటి శుద్ధి కర్మాగారం, సింగరేణి గనులు






ఉన్నాయని, నిరుద్యోగులైన అన్ని వర్గాల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తే జీవనోపాది పెంపొందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాచలం, పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయాలు పరంగా పర్యాటక శాఖను అభివృద్ధి చేసుకొని ఉపాధి అవకాశాలు కల్పించుకోవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్‌ను జిల్లాలోని ముఖ్యమైన దేవాలయాలు, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఉద్యానం, సంక్షేమం, నీటి పారుదల, విద్యుత్, పౌర సరఫరాలు, గిరిజన సంక్షేమం తదితర ముఖ్యమైన శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. అనంతరం కవులు, కళాకారులతో ముచ్చటించారు. వారి రచనలు, కవితలు విన్నారు. వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేష్ శ్యాం, జిల్లా అటవీ శాఖ అధికారి కిష్టా గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవోలు మధు, దామోదర్‌రావులు పాల్గొన్నారు.




# ఖమ్మం జిల్లాలో రేపు డిప్యూటీ సీఎం పర్యటన

**కలెక్టరేట్లో ఎస్బిఐ బ్రాంచ్ ప్రారంభించనున్న విక్రమార్క**

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిది:**

డిప్యూటీ చీఫ్ మినిస్టర్ రాష్ట్ర ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈనెల 27వ తేదిన ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఆరోజు ఉదయం 5.30గంటలకు హైద్రాబాద్ నుంచి బయలుదేరి ఖమ్మంలోని తన ప్రజాభవన్‌కు చేరుకుంటారు. ఉదయం9.45 గంటల నుంచి 10.45 గంటల వరకు ఐడిఓసిలో స్టేట్‌బ్యాంకు కలెక్టరేట్ బ్రాంచ్ ప్రారంభోత్సవంతోపాటు శ్రీశక్తి క్యాంటీన్ ఏర్పాటు, ఆ తర్వాత మహిళా సంఘాలతో సమీక్షలో పాల్గొంటారు. అనంతరం 11.15 నిమిషాలకు ఖమ్మం నుండి బయలుదేరి బోనకల్లు మండలం తూటికుంట్ల వెళతారు. తూటికుంట్ల నుంచి రాఫెల్‌రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం12గంటలకు కలకోట చేరుకొని కలకోట పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేయడంతో పాటు కలకోట నారాయణపురం బీటి రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. అదే విధంగా గౌడ సోదరులకు కాటమయ్య కిట్స్ పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం ఒకటి ముప్పై గంటల నుంచి రెండు 15గంటల వరకు చిరునవ్వుల గ్రామంలో భట్టి విక్రమార్క ఉంటారు. అనంతరం రెండు 30గంటలకు చిరునవ్వుల నుంచి డబ్బాకుపల్లికి బిటి రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 3.15గంటల నుంచి చిరుమర్రితో పాటు ముదిగొండ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన వివిద అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. చిరుమర్రి వెంకటాపురం బిటిరోడ్డుకు ఆయన శంకుస్థాపన చేస్తారు. మూడు 45గంటలకు ఖమ్మంకోదాడ ఆర్అండ్‌బి రోడ్డు నుంచి రాఘవపురానికి బిటిరోడ్డుకు ఆయన శంకుస్థాపన చేస్తారు. నాలుగు గంటలకు లక్ష్మీపురం చేరుకొని లక్ష్మీపురం వైపు బిటి రోడ్డు వేసేందుకు శంకుస్థాపన చేస్తారు. అదే విధంగా 4.45గంటలకు ఎడవల్లి గ్రామానికి చేరుకొని ఎడవల్లి కట్టకూరు గ్రామానికి బిటి రోడ్డు వేసేందుకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత 5.15గంటలకు మాధవపురం చేరుకొని మాధవపురంఎడవల్లికి వెళ్లే బిటి రోడ్డుకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారు. ఈ విధంగా డిప్యూటీ సీఎం ఈనెల 27వ తేది ఆదివారం ఖమ్మం, మదిర నియోజకవర్గాల్లో సుడిగాలి మాదిరిగా పర్యటన సాగనుంది.

# భద్రాద్రిలో ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరామ్ పర్యటన

**-మార్నింగ్ వాక్ నిర్వహించి పలు వినతులు సేకరణ**

**-వినతులను ప్రభుత్వానికి నివేదిస్తానని హామీ**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ పర్యటించారు. ఉదయం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాకర్లతో



ముచ్చటించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఎమ్మెల్సీకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి మెమోంటో ప్రసాదం, కళ్యాణ అక్షతలు వితరణ చేశారు. అనంతరం పట్టణంలో బస చేసే విడిదికి పలువురు ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,సీనియర్ సిటిజెన్స్ ఎమ్మెల్సీను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాలను సమర్పించారు. ముఖ్యంగా ఆంధ్రాలో విలీనమైన ఆ గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కృషి చేయాలని, దేవస్థాన అభివృద్ధికి మొత్తంలో నిధులు కేటాయించే విధంగా, అండర్ డ్రైనేజీ సిస్టం కొరకు నిధులు, కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి బూర్గంపహాడ్ మండలంలోని పాండురంగాపురం నుంచి భద్రాచలం వరకు రైల్వేలైన్ ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ కోదండ రామ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కారం దిశగా సాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు.